
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల
సోమవారం 10 ఫిబ్రవరి 2025 11 పేజీలు


## ఆరోగ్య కేంద్రం వైద్య సేవలను
# ప్రజలు వినియోగించుకోవాలి..
### - జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా





**సూర్య ముస్తాబాద్**

ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్య సేవలను ప్రజలు వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పేర్కొన్నారు.ఆదివారం ముస్తాబాద్ మండలం పోత్గల్ గ్రామంలో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా క్షేత్ర స్థాయిలో పర్యటించారు.ఈ సందర్భంగా గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని, షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బాలుర వసతి గృహాన్ని, వ్యవసాయ మార్కెట్ యార్డు గోదాంను, ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలను సందర్శించి, అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే పేషెంట్లకు మెరుగైన వైద్యం అందించాలని వైద్యులు, సిబ్బందికి కలెక్టర్ సూచించారు. అనంతరం గ్రామంలో షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బాలుర వసతి గృహాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి సమస్యలు ఉంటే తెలపాలని కోరారు. ఉన్నత శిఖరాలను అధిరోహించడానికి (మిగతా 2లో)

### శ్రీ శ్రీ సచ్చిదానంద సరస్వతి స్వామి
# ఆధ్వర్యంలో మహాకుంభాభిషేకం
#### శ్రీ కాళేశ్వర ముక్తేశ్వరాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర మంత్రులు

**సూర్య మంథని**

శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి దేవాలయంలో ఆదివారం శ్రీ శ్రీ సచ్చిదానంద సరస్వతి స్వామి ఆధ్వర్యంలో మహా కుంభాభిషేకం కార్యక్రమం



ఘనంగా నిర్వహించారు.కాళేశ్వర దేవాలయంలో మహా కుంభాభిషేక మహోత్సవంలో భక్తి శ్రద్ధల మధ్య రాష్ట్ర మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ , కొండా సురేఖ,శాసనసభ్యులు గండ్ర సత్య నారాయణ, దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్యర్, భక్తులు అధిక సంఖ్యలో ఈ పవిత్ర వేడుకలకు హాజరై, స్వామి వారి ఆశీస్సు లు పొందారు. శ్రీ సచ్చిదనంద సరస్వతి స్వామి ఆధ్వర్యంలోజరిగిన మహా కుంభాభిషేకం వేద మంత్రోచ్చారణల నడుమ ప్రత్యేక పూజలు, హెూవ నాలు, అభిషేకాలు నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుండి విచ్చేసిన భక్తజనం ఈ వేడుకల్లో పాల్గొని భక్తి (మిగతా 2లో)

### కాంగ్రెస్‌పై నమ్మకంతో
# నరేందర్ రెడ్డిని గెలిపించండి
### - వొడితల ప్రణవ్ బాబు

**సూర్య, హుజురాబాద్**

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం పై నమ్మకంతో ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత వూట్కూరి నరేందేర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్ బాబు అన్నారు. ఆదివారం హుజురాబాద్ పట్టణంలోని సిటీ (మిగతా 2లో)







# కాంగ్రెస్ పై నమ్మకంతో నరేందర్ రెడ్డిని గెలిపించండి

(మొదటి పేజి తరువాయి)

సెంట్రల్ కన్వెన్షన్ హాల్ లో జరిగిన పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనం సభకు ఆయన ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి తో పాటు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టభద్రులు ఓటును వృధా చేసుకోవద్దని, ఓటు వేసేటప్పుడు జాగ్రత్తగా వేయాలని సూచించారు. హుజురాబాద్ నియోజకవర్గ వ్యాప్తంగా 13వేల పట్టభద్రుల ఓట్లు ఉన్నాయని, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఎన్ఎస్ యుఐ, యూత్ కాంగ్రెస్, కాంగ్రెస్ అనుబంధ సంఘాలు పనిచేసి హుజురాబాద్ నుండి అత్యధిక మెజారిటీ ఇవ్వాలని కోరారు. 42 నియోజకవర్గాల కంటే హుజురాబాద్ నుండే అధిక మెజారిటీ వచ్చేలా కృషి చేస్తామని తెలిపారు. మండలికి వెళ్లిన తదుపరి హుజురాబాద్ నియోజకవర్గానికి విద్యారంగంపై తగిన నిధులు కేటాయించాలని కోరారు. విద్యారంగానికి కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత అధిక ప్రాధాన్యత ఇచ్చిందని, దాంట్లో భాగంగానే ఏడాది కాలంలోనే 55,000 మందికి నియామక పత్రాలను అందజేశామని తెలిపారు. 54 ఏళ్ల వయసులో 54 విద్యాసంస్థలను నెలకొల్పడం ద్వారా విద్యారంగం పట్ల నరేందర్ రెడ్డికి ఉన్న శ్రద్ధ ఎలాంటిదో అర్థం చేసుకోవచ్చని తెలిపారు.

**విద్యా రంగానికి మరింత సేవ చేస్తా....**

**- నరేందర్ రెడ్డి...**

తనను పట్టభద్రుల ఎమ్మెల్సీగా గెలిపిస్తే విద్యారంగానికి మరింత సేవ చేస్తానని ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత వి. నరేందర్ రెడ్డి అన్నారు. విద్యావేత్తగా సమాజంలో ఉన్న సమస్యల పట్ల అవగాహన ఉందని, కాంగ్రెస్ పార్టీ తనపై వచ్చిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని ఆయన అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఆశయాల మేరకు పనిచేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు సత్య ప్రసన్న రెడ్డి, గూడూరి స్వామిరెడ్డి, సింగిల్ విండో చైర్మన్ సుగుణాకర్ రెడ్డి, ఆంజనేయ స్వామి దేవస్థాన చైర్మన్ కొలిపాక శంకర్, అధికార ప్రతినిధి సొల్లు బాబు, హుజురాబాద్ మండల అధ్యక్షుడు కిరణ్ కుమార్, హుజురాబాద్ పట్టణ, మండల మహిళా అధ్యక్షురాలు పుష్పలత, రాధ, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రాహుల్, సోషల్ మీడియా ఇంచార్జి రాజా, లావణ్య, లక్ష్మారెడ్డి, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గోస్కుల శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ సభ్యులు దండ శోభ-విక్రమ్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ రాజేంద్ర ప్రసాద్, వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు గోవర్ధన్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, మైనారిటీ నాయకులు ఉస్మాన్ పాష, వేల్పుల రత్నం పాల్గొన్నారు.

# ప్రభుత్వాల మాటలు నమ్మి పట్టభద్రులు మోసపోయారు

## - ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు

**సూర్య సిరిసిల్ల టౌన్**

నిన్న మొన్నటి వరకు కనిపించని ప్రతి ఒక్కరు ఈరోజు పట్టభద్రులకు ఇది చేస్తాం అది చేస్తున్నామని వస్తున్నారని అలాంటి వారి మాటలు నమ్మవద్దని ఇప్పటికే ప్రభుత్వాల మాటలు నమ్మి పట్టబద్రులు మోసపోయారని ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు అన్నారు. సిరిసిల్ల పట్టణంలోని పద్మనాయక కళ్యాణ మండపం లో ట్రస్మా సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు నాగుల శ్రీనివాస్ గౌడ్ అధ్యక్షతన పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనం జరిగింది ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన పట్టభద్రుల ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు పట్టభద్రుల ఉద్దేశించి మాట్లాడుతూ దేశ అభివృద్ధిలో కీలక పాత్ర పట్టభద్రులదని అటువంటి పట్టభద్రులు ఈరోజు పెడదారులు పట్టడానికి పాలకులే కారణమవుతున్నారని వారికి తగిన ప్రోత్సాహాలు కల్పించగా వారు పెడదారులు పడుతున్నారాని యువతకు స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రాం నిర్వహించి వారికి ప్రైవేట్ రంగంలోనైనా ఉద్యోగాలు



ఇప్పించేలా చర్యలు తీసుకోవాలని కానీ ప్రభుత్వం పట్ట బద్రులను విస్మరించిందని అన్నారు. తనను పట్టబద్రుల ఎమ్మెల్సీలో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని పట్టభద్రులు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అధిక మెజారిటీతో గెలిపిస్తే పట్టబద్ధరులకు రిసోర్స్ సెంటర్లో ఏర్పాటు చేసి స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్ ద్వారా ఉపాధి అవకాశాలు కల్పిస్తానని అన్నారు. ప్రజల కోసం ప్రజా సమస్యలపై పట్టబద్రుల సమస్యల కృషికై తాను పోటీలో ఉన్నానని సేవే మార్గంగా మీ ముందుకు వస్తున్నానని ఆలోచించండి ఆగం కాకండి అని అన్నారు. ట్రస్మా అనే సంఘం స్థాపించి ఎంతోమందికి సమస్యల పరిష్కారానికి కృషి చేశానని అన్నారు. ఇప్పటివరకు ఎంతోమంది ఎమ్మెల్సీగా వచ్చి పట్టబద్రులకు ఎలాంటి సహాయ సహకారాలు అందించలేదని శాసనమండలిలో కొట్లాడేందుకు మన బలం గళం కావాలని ఆ గలాన్ని బలాన్ని నేనవుతానని అన్నారు ఏ సమస్య వచ్చినా ముందు వరుసలో ఉండే వ్యక్తిని ఆ సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. అన్ని ప్రైవేట్ రంగాల్లో పనిచేస్తున్న ప్రతి ఒక్కరికి 10 లక్షల బీమా 10 లక్షల హెల్త్ ఇన్సూరెన్స్ పై కొట్లాడుతున్నానని దానిని సాధించి తీరుతానని అన్నారు.ఏ పార్టీ వాడు అని చూడకుండా ఎంతటి వాడు అనేది చూడండి అని అన్నారు. సోమవారం నాడు బారి ర్యాలీతో వెళ్లి నామినేషన్ ని వెయ్యబోతున్నానని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల జిల్లా ట్రస్మా బాధ్యులు పట్టబద్రులు 1000 మంది హాజరయ్యారు.

# పట్టభద్రుల ఎం.ఎల్.సి అభ్యర్థి ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డికి సిపిఐ సంపూర్ణ మద్దతు

## - సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు,మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్,నిజామాబాద్, అదిలాబాద్,మెదక్ పట్టభద్రుల కాంగ్రెస్ అభ్యర్థి ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డికి భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) సంపూర్ణ మద్దతు తెలుపుతున్నట్లు సిపిఐ నేతలు జాతీయ కార్యవర్గ సభ్యులు మాజీ శాసనసభ్యులు చాడ వెంకటరెడ్డి తెలిపారు.కరీంనగర్ నిజామాబాద్ అదిలాబాద్ మెదక్ పట్టభద్రుల నియోజకవర్గం పరిధిలోని సిపిఐ జిల్లా కార్యదర్శిల సమావేశం ఆదివారం కరీంనగర్ లోని బద్దం ఎల్లారెడ్డి భవన్ లో జరిగింది. సమావేశమునకు సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కలవేన శంకర్, ఈ.టి. నర్సింహ లు ముఖ్య అతిథులుగా హాజరై పట్టభద్రుల నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న నరేందర్ రెడ్డి కి మద్దతు రాష్ట్ర పార్టీ నిర్ణయించిన విషయాన్ని తెలియజేశారు. పార్టీ నిర్ణయం ప్రకారం పట్టభద్రుల నియోజకవర్గంలో ఉన్నటువంటి పార్టీ శ్రేణులతో పాటు పట్టబద్రులందరినీ కలిసి నరేందర్ రెడ్డి ని గెలిపించడం కోసం పార్టీ నాయకత్వం కృషి చేయాలని సూచించారు. ఈ నేపథ్యంలోనే తన గెలుపు కోసం సిపిఐ సహాయ సహకారాలు అందించాలని ఎమ్మెల్సీ



అభ్యర్థి నరేందర్ రెడ్డి సిపిఐ కార్యాలయానికి వచ్చి సమావేశంలో పాల్గొన్న వారిని కోరారు. అందుకు సానుకూలంగా స్పందించిన రాష్ట్ర నాయకులు, జిల్లా కార్యదర్శులు గెలుపుకు హామీ ఇచ్చారు.సమావేశంలో సీపీఐ కరీంనగర్ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి సిద్ధిపేట జిల్లా కార్యదర్శి మంద పవన్ రాజన్న సిరిసిల్ల జిల్లా కార్యదర్శి గుంటి వేణు,పెద్దపల్లి జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం. జగిత్యాల జిల్లా కార్యదర్శి వెన్న సురేష్.మంచిర్యాల జిల్లా కార్యదర్శి. రామడుగు లక్ష్మణ్ ఆదిలాబాద్ జిల్లా కార్యదర్శి. ముడుపు ప్రభాకర్ రెడ్డి.హనుమకొండ జిల్లా కార్యదర్శి.కర్రే భిక్షపతి. నిజామాబాద్ జిల్లా కార్యదర్శి పి.సుధాకర్.నిర్మల్ జిల్లా కార్యదర్శి ఎస్.విలాస్ తదితరులు పాల్గొన్నారు

# ఆరోగ్య కేంద్రం వైద్య సేవలను ప్రజలు వినియోగించుకోవాలి..

(మొదటి పేజి తరువాయి)

చక్కగా చదువుకోవాలని విద్యార్థులకు కలెక్టర్ సూచించారు. వసతి గృహంలోని స్టోర్ రూమ్, వంటగది డార్మెట్రీలను కలెక్టర్ పరిశీలించారు. విద్యార్థులు ఆడుకోవడానికి క్రికెట్ కిట్ సమకూర్చాలని అధికారులను ఆదేశించారు. నాణ్యమైన ఆహారం అందించాలని సూచించారు.తదనంతరం గ్రామంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గోదాంను తనిఖీ చేశారు. అందుబాటులో ఉన్న ఎరువుల గురించి ఆరా తీశారు.చివరగా గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను కలెక్టర్ పరిశీలించారు. నిర్మాణ దశలో ఉన్న తరగతి గదులు పూర్తి చేయడంలేదనే విషయాన్ని స్థానికులు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, నిర్మాణం పూర్తి చేసేందుకు తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఏమైనా ఇబ్బందులు ఉంటే పరిష్కరించాలని తహశీల్దార్, ఎంపీడీఓ లను కలెక్టర్ ఆదేశించారు. జిల్లా వైద్యాధికారి డా.రజిత, పిఆర్ ఈఈ సుదర్శన్ రెడ్డి, తహశీల్దార్ సురేష్, ఎంపీడీఓ బీరయ్య, మెడికల్ ఆఫీసర్ డా.గీతాంజలి, వార్డెన్ శంకర్, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ శ్రీ సచ్చిదానంద సరస్వతి స్వామి ఆధ్వర్యంలో మహాకుంభాభిషేకం

(మొదటి పేజి తరువాయి)

పారవశ్యంతో స్వామివారిని దర్శించు కున్నారు. మంగళ వాద్యాలతో ఆలయం అంతటా కోలాహలంగా మారింది.ఆలయ ప్రాంగణం లో భక్తులకు అన్నదానం నిర్వహించారు.ఈ మహా పుణ్య కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ఆలయ అర్చకులు, అధికారులు, భక్త సముదాయం, సేవాదారులు అందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తూ, స్వామివారి కృప ఎల్లప్పుడూ భక్తులపై ఉండాలని రాష్ట్ర మంత్రులు ఆకాంక్షించారు.ఈ ఉత్సవంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ కిరణ్ ఖరే తదితర అధికారులు పాల్గొన్నారు.

# బీరప్ప ఆలయం పునర్నిర్మాణానికి శ్రీకారం

**సూర్య రామడుగు/ కరీంనగర్ ప్రతినిధి**



కరీంనగర్ జిల్లా రామడుగు మండలం కొక్కెరకుంటలోని బీరప్ప ఆలయం పునర్నిర్మాణ కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేకల ప్రభాకర్ శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగా.. గ్రామంలోని సంఘం కార్యాలయం నుంచి 500 మంది కులస్తులు డప్పు చప్పుళ్లతో ఊరేగింపుగా ఆలయ ప్రాంతానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా సంప్రోక్షణ చేసి..పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంతోష్ కుమార్, బీరయ్య, మల్లయ్య, కడారి ఐలయ్య, కర్రె రాజు, వేముండ్ల కానుకయ్య, నాగం సంపత్ కుమార్, నాగం మల్లయ్య, వేముండ్ల లచ్చయ్య, వేముండ్ల కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మల్లన్న గుడికి భూమి పూజ

**సూర్య, వీణవంక**



వీణవంక మండలంలోని మల్లన్నపల్లి గ్రామ శివారులో గల పురాతన కాలం నుండి గల టేకుల మల్లన్న రాతి విగ్రహ స్థానంలో గుడి నిర్మాణానికి గ్రామస్థుల విరాళాలతో ముందుకు రాగా గ్రామస్థుల ఆధ్వర్యంలో పండితుడు ఫణిందర్ శర్మ భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మా తాతల కాలము నుండి నేటి వరకు ప్రతి సంవత్సరం శివరాత్రి రోజున మా గ్రామంతో పాటు చుట్టూ ప్రక్కల గంగారం, బేతిగల్, ఘన్ముకుల, కొండ పల్కల , గద్దపాక, కల్వల గ్రామ వాసులు మొక్కులు చెల్లించుకుంటారని వివరించారు. ప్రాముఖ్యత గల రాతి శిలా స్థానంలో విరాళలతో పూర్తి చేస్తామని తెలిపాడు. ఈ కార్యక్రమంలో పోతవెన రవి, మండల గట్టయ్య, కనవేన అభినవ్, కనవేన శ్రీనివాస్, గడల శ్రీనివాస్, చింతల రాజు, మండల తిరుపతి, కాగితపు కొమురయ్య, కనవేనా ఐలయ్య, భాషవేనా సమ్మయ్య, కాగిత రాజయ్య, మండల కర్ణాకర్, కనవేనా అనిల్, గణేష్, ముట్టికే రాజు, వివిధ గ్రామాల ప్రజలు, మల్లన్న పల్లె భక్తులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.



నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com




# రుద్రంగిలో ప్రభుత్వ భూములను పరిరక్షించాలి

## - బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దేగావత్ తిరుపతి

**సూర్య రుద్రంగి**

రుద్రంగి మండల కేంద్రంలోని గ్రామ పరిధిలోని ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా పరిరక్షించాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దేగావత్ తిరుపతి అన్నారు. ఆదివారం రుద్రంగి మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులతో కలిసి బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దేగావత్ తిరుపతి విలేకరులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ పరిధిలోని సర్వే నెంబర్ 428/2, 428/3, 428/4 సర్వే నెంబర్లలోని ఒక ఎకరం ముప్పై రెండు(1-32) గుంటలు గల ప్రభుత్వ భూమిలో రుద్రంగి మండల పంచాయతీ ఆఫీసర్, రుద్రంగి గ్రామ పంచాయతీ కార్యదర్శిలు రాజకీయ అండ దండలతో ప్రైవేట్ వ్యక్తులకు ఇంటికి పర్మిషన్లు జారీ చేస్తూ డబ్బులు దండుకుంటూ ప్రభుత్వ భూమి అన్యక్రాంతం చేశారని గ్రామానికి చెందిన పిట్టల నరేష్ హైకోర్టులో పిల్ దాఖలు చేయగా, ఈ పిల్ను హై కోర్టు ప్రధాన న్యాయమూర్తి హైకోర్టు జడ్జి రాజన్న సిరిసిల్ల జిల్లా డీపీఓను అట్టి భూమికి సంబంధించి సమగ్ర విచారణ



చేపట్టి 15 రోజుల్లో పూర్తిచేసి రిపోర్టు ఫైల్ చేయవలిసిందిగా ఆదేశించడం జరిగిందన్నారు. ఇప్పుడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ నాయకులు గతంలో బస్టాండ్ ప్రాంతంలో ప్రభుత్వ భూమిలో రియల్ ఎస్టేట్ చేస్తున్నారని అబద్దపు ఆరోపణలు చేశారని, అప్పటి రెవెన్యూ అధికారులు సర్వే నిర్వహించి ప్రభుత్వ భూములకు సంబంధించి హద్దులు వేసి నక్ష తీసి గ్రామ పంచాయతీ, ఎంపీడీఓ, తాసీల్దార్ కార్యలయంలో అందించడం జరిగిందన్నారు. ప్రైవేట్ భూములను ప్రభుత్వ భూములుగా చూపి నిరసనలు తెలిపిన అప్పటి నాయకులు ఇప్పుడు ప్రభుత్వ భూములు అన్యక్రాంతం అయితే ఎందుకు పట్టించుకోవడంలేదని ప్రశ్నించారు. ప్రభుత్వ కార్యాలయాలు, అభివృద్ధి పేరిట ఎన్నో ఎండ్ల నుండి పట్టాకు ఉండి వ్యవసాయ చేసుకుంటున్న పేదలకు చెందిన భూములను సర్వే చేస్తున్న అధికారులకు గ్రామంలోని ప్రధాన రహదారి వెంబడి బస్టాండ్ ఏరియాలో విలువ గలు భూములు అన్యాక్రాంతం అయితే గ్రామ పంచాయతీ అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. గ్రామంలోని ప్రభుత్వ భూమిలో ఎలాంటి ప్రలోభాలకు తలొగ్గకుండా సర్వే నిర్వహించి అక్రమ నిర్మాణాలను అరికట్టి వారిపై చర్యలు తీసుకునేంత వరకు రుద్రంగి ప్రజల పక్షాన బీఆర్ఎస్ పార్టీ పోరాటం చేస్తుందన్నారు. ప్రభుత్వ కార్యాలయాలు, అభివృద్ధి కోసం ప్రభుత్వ భూమి అవసరం ఉన్నందున ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ప్రత్యేక చొరువ తీసుకొని అక్రమ నిర్మాణాలను తొలగించే విధంగా ప్రభుత్వ అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు దయ్యాల కమలాకర్, నాయకులు గంగం మహేష్, మాడిశెట్టి ఆనందం, చెప్యాల గణేష్, ఉప్పులూటి గణేష్, దుబ్బ రవి, కొడగంటి శ్యామ్, గొళ్లెం నర్సింగ్, నరేష్, ఆకుల గంగాధర్, తర్రె గంగరెడ్డి, పెద్దులులతో పాటు పాల్గొన్నారు.

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల చట్టబద్ధత కల్పించాల్సిందే

**- పర్శ హన్మాండ్లు**

**సూర్య సిరిసిల్ల టౌన్**



బీసీ కుల గణనపై రాష్ట్ర ప్రభుత్వం చట్టబద్ధత కల్పిస్తేనే కాంగ్రెస్ పార్టీపై నమ్మకం పెరుగుతుందని బీసీ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శా హనుమాన్లు అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా బీసీ సంఘ భవనంలో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఇట్టి సమావేశం బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు వీరవేని మల్లేష్ యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఎమ్మెల్సీ ఎన్నికలు,బీసీ కులగణలపై కులంకుషకగా చర్చించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శా హనుమాన్లు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం బీసీ కులగణనకు ముందుకు రావడం హర్షణీయమని అన్నారు. కామారెడ్డి డిక్లరేషన్ పేరిట 42 శాతం బీసీలకు కల్పిస్తామని ఇచ్చిన హామీ ప్రకారం అమలుచేసి నిరూపించుకోవాలన్నారు. రాష్ట్రంలో జరిగిన బీసీ కులగనులలో బీసీల వాటా తగ్గించడం బాధాకరమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే బీసీల బతుకులు మారుతాయని అనుకున్నామని, బీసీలను వంచిస్తుందని అన్నారు. బీసీ కులగణపై రాష్ట్ర ప్రభుత్వం పునర్ సమీక్షించి సవరణ చేసి తిరిగి ప్రజల ముందు ఉంచాలని కోరారు. బీసీ కులగణను తేల్చిన తర్వాతే రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లోకి వెళ్లాలని డిమాండ్ చేశారు. బీసీ కులాలపై చట్టం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు వీరబోయిన మల్లేష్ యాదవ్,సిరిసిల్ల పట్టణ అధ్యక్షుడు తడక కమలాకర్,జిల్లా నాయకులు తోట రాములు,బచ్చు ప్రసాద్, ఇల్లంతకుంట తిరుపతి,దుబాల కొండయ్య, సామల తిరుపతి,కత్రోజే శంకర్,కస్ప రవీందర్, చిందం శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ సంక్షేమ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా సోము

**సూర్య బోయినపల్లి**



ఆల్ ఇండియా బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా బోయినపల్లి మండలం తడగొండ గ్రామ బుర్ర సోమును నియమించినట్లు ఆల్ ఇండియా బిసి ఎస్సీ ఎస్టీ మైనార్టీ సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కొత్త విజయ భాస్కర్ ఆదివారం తెలిపారు. ఈ సందర్భంగా బుర్ర సోము మాట్లాడుతూ నా నియామకానికి కృషిచేసిన నాయకులు లక్ష్మణ్, మెహబూబ్, ఫిరోజ్, సంపత్ సదానందంలకు కృతజ్ఞతలు తెలిపారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

**సూర్య బోయినపల్లి**



మండలం తడగొండ, గ్రామానికి చెందిన రెండ్ల బాబాన్న, అనంతపల్లి గ్రామ బిఆర్ఎస్ గ్రామ ఎస్సీ సెల్ అధ్యక్షులు రోమాలు తిరుపతి వాళ్ళ తల్లి యైన రోమాల కనుకమ్మ, ఇదే గ్రామానికి చెందిన బోస్ పోచవ్వ ఇటీవల అకాల మరణం చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే రవి శంకర్.వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో తడగొండ మాజీ సర్పంచ్ చిందం రమేష్, మండల మాజీ కో-ఆప్షన్ సభ్యులు మహ్మద్ ఆజ్జు, మాజీ ఉప సర్పంచ్ పర్శ మల్లేశం,సోషల్ మీడియా కన్వీనర్ కమల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ రుక్మిణి విఠలేశ్వర స్వామి 34వ వార్షికోత్సవం

**సూర్య సిరిసిల్ల టౌన్**



సిరిసిల్ల గాంధీ నగర్ హనుమాన్ దేవాలయం 34వ వార్షికోత్సవం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. మున్సిపల్ పరిధిలోని గాంధీ నగర్ శ్రీ రుక్మిణి విఠలేశ్వర స్వామి దేవాలయం 34వ వార్షికోత్సవం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. నేటి ఉదయం నుంచి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించగా యజ్ఞము,రుక్మిణి విఠలేశ్వర స్వామి కళ్యాణము నేత్రపర్వంగా నిర్వహించారు. అనంతరం హాజరైన భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని



ఏర్పాటు చేశారు. చుట్టు పక్కల ప్రాంతాల నుండి భక్తులు భారీగా తరలివచ్చి ఇట్టి దైవ కార్యక్రమంలో పాల్గొని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.

## మజీద్ కమిటీ ఎన్నికలకు మొదలైన నామినేషన్ల పర్వం

**సూర్య సిరిసిల్ల టౌన్**

సిరిసిల్ల మజీద్ కమిటీ ఎన్నికలకు నామినేషన్ల ప్రక్రియ మొదలైంది. సిరి సిల్ల మజీద్ కమిటీ ఎన్నిక లకు నాగార మోగింది. ఎన్నికల్లో అధ్యక్ష పదవి కోసం ఉత్కంఠత నెలకొంది. సీనియర్ వర్సెస్ జూనియర్ వర్గాలలో పోటీతత్వం నెలకొంది. మజీద్ కమిటీ అధ్యక్షునిగా పోటీ చేసేందుకు నామినేషన్లు ప్రారంభం కాగా మొదటి రోజు రెండు నామినేషన్లు దాఖలు అయ్యాయి. సీనియర్ల గ్రూపు నుండి రీనా బాబా కొడుకు సయ్యద్ సమీ నామినేషన్ దాఖలు చేశారు. మరో వైపు జూనియర్ గ్రూపు నుండి మాజీ సదర్ కైరత్ అట్టహాసంగా నామినేషన్ దాఖలు చేశారు. ఈసారి ఎన్నికలు ప్రతిష్టాత్మకంగా జరగనున్నాయి.

### రాజేశ్వరరావు భౌతిక కాయానికి

## నివాళులు అర్పించిన ఎమ్మెల్యే సత్యం

**సూర్య బోయినపల్లి**



మండలం కోదురుపాక గ్రామానికి చెందిన సింగిల్ విండో చైర్మన్ జోగినిపల్లి వెంకట రామారావు సోదరుడు జోగినిపల్లి రాజేశ్వర రావు మరణించారు. ఆయన భౌతిక కాయానికి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం నివాళులర్పించారు. మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వన్నెల రమణారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మహేశ్వర్ రెడ్డి,నాగుల వంశీ, సంభ లక్ష్మి రాజము,ఏనుగుల కనకయ్య, గుడి శ్రీనివాసరెడ్డి తదితరులు ఉన్నారు.

## ఘనంగా ఆలయ వార్షికోత్సవ వేడుకలు

**సూర్య రాజన్న సిరిసిల్ల**



సిరిసిల్ల పట్టణం గాంధీ నగర్ లోని శ్రీ భక్తాంజనేయ రుక్మిణి విఠలేశ్వర కాలభైరవ స్వామి ఆలయ 34 వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో భాగంగా ఆదివారం ఉదయం ధ్వజారోహణము,అష్టోత్తర శతనామావళి పూజ కార్యక్రమం, శ్రీ రుక్మిణి వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణము వైభవపేతంగా నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు లగిశెట్టి రమేష్ పంతులు, గోషికొండ సత్తయ్య పంతులు ఆధ్వర్యంలో మహా యజ్ఞ కార్యక్రమం తోపాటు భక్తులకు అన్నప్రసాద వితరణ చేపట్టారు. ఈ కార్యక్రమంలో స్థానిక వార్డు మాజీ కౌన్సిలర్ గుండ్లపెల్లి నీరజ పూర్ణచందర్, ఆలయ అధ్యక్షులు వడ్లకొండ ఆనందం, కార్యదర్శి కుడిక్యాల శంకర్, ఉపాధ్యక్షులు కోడం అమర్నాథ్, సహాయ కార్యదర్శి పతిపాక వేణుగోపాల్, కోశాధికారి కోమాకుల ఆంజనేయులు, ఆలయ కమిటీ సభ్యులు యేముల నారాయణ, స్వర్గం ప్రసాద్, పరికిపండ్ల నారాయణ, పంతం రవి, అంకారావు జ్ఞానోభ, అంకారపు కృష్ణహరి, శ్రీపతి పరుశురాంతో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా ప్రధాన కార్యదర్శిగా యం.డి అజీమ్

**సూర్య చందుర్తి**



తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ టీ యు డబ్ల్యూ జె రాజన్న సిరిసిల్ల జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా ప్రధాన కార్యదర్శిగా వేములవాడ టీ న్యూస్ సీనియర్ జర్నలిస్ట్ను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం వేములవాడ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో జరిగిన మూడు జిల్లాల మహాసభ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ మీడియా అకాడమి తొలి ఛైర్మెన్, టీ యూ డబ్ల్యూ జె రాష్ట్ర అధ్యక్షులు అల్లం నారాయణ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో భాగంగా జరిగిన సమావేశంలో జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులను ఏకాగ్రీవంగా నియమించారు. ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా ప్రధాన కార్యదర్శిగా చందుర్తి వాస్తవ్యులు వేములవాడ టీ న్యూస్ జర్నలిస్ట్ అజ్జు భాయ్ నియామకం కావడంతో పలువురు జర్నలిస్టులు చందుర్తి మండల ప్రజలు, హర్ష వ్యక్తం చేశారు.

## గురుకులం విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలి

**- కంచర్ల రవి గౌడ్**

**సూర్య సిరిసిల్ల టౌన్**



గురుకులాలలో వరుస ఫుడ్ పాయిజన్లపై ఆగ్రహం వ్యక్తం చేసిన డిఆర్ఎఫ్ కంచర్ల రవి గౌడ్. ఆదివారం రోజున సిరిసిల్ల తెలంగాణ భవన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ మహబూబాబాద్ జిల్లా దామరవంచ గిరిజన గురుకులంలో ఫుడ్ పాయిజన్ జరిగి 16 మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారని విద్యార్థులు ఆసుపత్రి పాలు కావడం ఈ ప్రభుత్వ నిర్లక్ష్యానికి పరాకాష్ట అని అన్నారు. ఈ ఏడాది కాంగ్రెస్ పాలనలో వరుస సంఘటనలతో ఫుడ్ పాయిజన్ కేసులతో విద్యార్థులు ఆందోళన చెందుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నా రని అన్నారు. ఆసుపత్రి పాలైన విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలని,ఫుడ్ పాయిజన్ కేసులు జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కోడం వెంకటేష్, గాజుల మహేష్, శ్రీకాంత్ మట్టి, తిరుపతి, ఉమేష్, లక్ష్మణ్ రాజు, ఉపేంద్ర, తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# తల్లిదండ్రులను పోషించని కొడుకులకు కౌన్సిలింగ్

**సూర్య జగిత్యాల అర్బన్**



కన్న తల్లిదండ్రులను పోషించక నిరాధరిస్తున్న కొడుకులు,కూతుర్లకు,వారి కోడళ్లకు తెలంగాణ అల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ ఆధ్వర్యంలో అసోసియేషన్ ప్రతినిధులు కౌన్సిలింగ్ చేయడంతో తాము తమ తల్లిదండ్రులను పోషిస్తూ, బాగోగులుచేసుకోవడానికి సమ్మతించి ఒప్పంద పత్రం రాసిచ్చారు.ఆదివారం జిల్లా కేంద్రంలోని అసోసియేషన్ కార్యాలయం కౌన్సిలింగ్ కేంద్రంకు ఆ కొడుకులు, కూతుర్లను,కోడళ్లను ఆ వృద్ధ తల్లిదండ్రుల అభ్యర్థన పై పిలిపించి వయో వృద్ధుల చట్టంపై అవగాహన కల్పించారు. తల్లిదండ్రులను పోషించక నిరాదరణకు గురిచేస్తే ట్రిబ్యునల్ అధికారి అయిన ఆర్డీవో 6 మాసాలకు పైగా జైలు శిక్ష,జరిమానా విధించే వీలు ఆ చట్టంలో ఉందని,మాయ మాటలతో, బెదిరింపులతో వారి ఆస్తులను రిజిస్ట్రేషన్ చేసుకున్నా అట్టి ఆస్తులు తిరిగి ఆ తల్లిదండ్రుల పేరిట మార్పిడి చేసే అధికారం జిల్లా కలెక్టర్‌కు ఉందని కౌన్సిలింగ్ చేశారు. జిల్లా కేంద్రానికి చెందిన కొరటాల నర్సయ్య, శాంతమ్మ అనే వృద్ధ తల్లిదండ్రులను ఆమె పెద్ద కుమారుడు,పెద్ద కోడలు,చిన్న కొడుకు,చిన్న కోడలు పోషించక వేధింపులకి గురి చేస్తున్నారని, వరంగల్ జిల్లా కేంద్రానికి చెంది జగిత్యాల పట్టణంలో అద్దెకు ఉంటున్న వృద్ధ తల్లిదండ్రులు తరిమెట్ల గంగారాం, వరమ్మ లను జగిత్యాల లోనే చిరు వ్యాపారాలు చేసుకుంటున్న ఇద్దరు కుమారులు, కోడళ్లు నిరాదరిస్తూ వేధింపులకు గురిచేస్తున్నారని, జిల్లా కేంద్రానికే చెందిన గుమ్మర్యాల వీరయ్య,,రత్నమ్మల ను వారి ఇద్దరు కూతుళ్లకు సమానంగా ఆస్తులు పంచి ఇచ్చినప్పటికీ పోషించడం లేదనే కారణంగా,నిజామాబాద్ జిల్లాకు చెంది జగిత్యాల పట్టణములో ఒక ప్రభుత్వ శాఖలో ఉద్యోగం చేస్తున్న కొడుకు తమను పోషించడం లేదని బొమ్మనాతి హన్మంత రావు,కౌసల్య అనే వృద్ధ తల్లిదండ్రులు సీనియర్ సిటీజేన్స్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ వద్దకు వచ్చి తమ గోడు వినిపించారు. వారి ఫిర్యాదుల మేరకు సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ ప్రతినిధులు హరి ఆశోక్ కుమార్ ఆధ్వర్యంలో అసోసియేషన్ ప్రతినిధులు ఆ కనికరం లేని కొడుకులు, కోడళ్లకు, కూతుర్లకు ఆదివారం కౌన్సెలింగ్ ఇవ్వడంతో వారు ఆ తల్లిదండ్రులను పోషిస్తామని,లేకుంటే తమపై చట్ట ప్రకారము ట్రిబ్యునల్ చైర్మన్ అయిన ఆర్డీవోకు కేసు దాఖలు చర్యలు తీసుకోవాలని స్టాంపు పేపర్ల పై ఒప్పంద పత్రాలు రాసిచ్చారు. ఈ కౌన్సిలింగ్ లో సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ ప్రతినిధులు గౌరిశెట్టి విశ్వనాథం,వెల్ముల ప్రకాష్ రావు,కరుణ,విజయ లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## అరెస్టులు చేయడం కాదు పెండింగుబిల్లులు చెల్లించాలి

**సూర్య కోరుట్ల రూరల్**



సంవత్సరం పూర్తి అయిన సర్పంచులకు ఇచ్చే పెండింగ్ బిల్లులను ఇవ్వకుండా ఇస్తామని మాయమాటలు చెబుతూ మభ్యపెడుతోందని సర్పంచుల పరిస్థితి ఆందోళనకరంగా ఉందని బిల్లులు రాకపోవడంతో మొగిలిపేట సర్పంచ్ ఆత్మహత్య చేసుకున్నాడని ఇలాంటి పరిస్థితి మరొకరికి రాకూడదని మాజీ సర్పంచులు ఆవేదన వ్యక్తం చేశారు. మాజీ సర్పంచుల పెండింగ్ బిల్లుపై ప్రభుత్వం తగు నిర్ణయం తీసుకొని మాజీ సర్పంచులను ఆదుకోవాలని కోరారు. సంవత్సరం దాటిన ప్రభుత్వానికి ఏ మాత్రం పట్టింపు లేదని బిల్లుల కోసం పోరాడితే అరెస్ట్ చేయడం సమంజసం కాదని కోరుట్ల మండల సర్పంచుల పోరం ప్రధాన కార్యదర్శి, వనతడుపుల అంజయ్య అన్నారు, ఊ అంటే మాజీ సర్పంచులను అరెస్టు చేయడం మీద ఉన్న దృష్టి పెండింగ్ బిల్లుల మీద సర్కారుకు లేకపోవడం విచారకరమని ఆవేదన వ్యక్తం చేశారు చాలామంది మాలాంటివారు చాలామంది ఇలాంటి గట్టు పరిస్థితిని ఎదుర్కొంటున్నారని, మరి కొంతమంది ఆత్మహత్య ప్రయత్నం చేశారని సంబంధిత పంచాయతీరాజ్ శాఖ అధికారులు మంత్రివర్యులు దృష్టి పెట్టాలని మాజీ సర్పంచుల బిల్లులను వెంటనే విడుదల చేసి ఆదుకోవాలని సర్పంచ్ లు కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు. సిహెచ్ నరసయ్య, రాజారెడ్డి, భీమిరెడ్డి, రాజనర్సయ్య, ముత్తయ్య, రాజేందర్, పిడుగు రాధా సందయ్య పాల్గొన్నారు.

## ఘనంగా పిఆర్టియు టిఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**సూర్య జగిత్యాల**



పంచాయతీరాజ్ ఉపాధ్యాయల సంక్షేమం కొరకు సామల యాదగిరి స్థాపించిన పిఆర్టియు 54వ ఆవిర్భావ దినోత్సవ వేడుకల జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఆదివారమ్ ఘనంగా నిర్వహించారు. పిఆర్టియు టీఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్షులు బోయిని పెల్లి ఆనందరావు జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బోయినపల్లి ఆనందరావు, యాల్ల అమర్నాథ్ రెడ్డి మాట్లాడుతూ పిఆర్టియు టిఎస్ ఆవిర్భావం నుండి ఉపాధ్యాయుల సంక్షేమం కొరకు జీరో వన్ జీరో జీతాలు, బదిలీలు పదోన్నతులలో కౌన్సిలింగ్ విధానం, హై స్కూల్‌లలో ఫిజికల్ సైన్స్, ఇంగ్లీష్ పోస్టుల మంజూరి, మహిళ ఉపాధ్యాయులకు మెటర్నిటీ చైల్డ్ కేర్ లీవులు మంజూరు చేయించిన ఘనత పిఆర్టియుదే అని వారన్నారు. ప్రభుత్వం గత ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగా సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి ఓపిఎస్ ను అమలు చేయాలని వారు అన్నారు. ఈ సందర్భంగా చాలా సంవత్సరాలు పిఆర్టియుకు సేవ చేసిన విశ్రాంత ఉపాధ్యాయులు కోగిల సత్యానారాయణ, పైడిపల్లి సత్యనారాయణ రావు, దండే గంగాధర్, మోర గోవర్ధన్ ల ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ఏవిఎన్ రాజు, సురేఖ, జమున, కోగిల కృష్ణ, సత్యరాజ్, రవికుమార్, మహేష్, సంధి శ్రీనివాసరెడ్డి, కుంభాల శ్రీనివాస్ రెడ్డి, రాజేందర్ రెడ్డి, రాజేష్, రత్నాకర్ రావు, దుబ్బయ్య, రాజగోపాల్, వాజిద్, వసంత, అనూజ, చందన, ప్రశాంతి, శ్రీదేవి, విద్యా దేవి, పద్మ, తరంగిణి పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**సూర్య జగిత్యాల**



జగిత్యాల జిల్లా కేంద్రంలోని న్యూ హై స్కూల్ 1989-90 బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం రాయల్ ఫంక్షన్ హాల్‌లో జరుపుకున్నారు. వారి చదువుకున్న రోజులను గుర్తు చేసుకొన్నారు. ఈ కార్యక్రమంలో ముగ్గురు గురువులు గడ్డల కైలాసం, కిషన్, గంగాధర్‌లతో పాటు విద్యార్థులు తిరుపురం రాంచందర్, ఎర్రోజు రజన్ కుమార్, తోట జితేందర్, లింగ శ్రీనివాస్, మన్నాన్, మల్యాల అశోక్, అతావుల్లా, నక్క గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## కనుల పండుగగా వెంకటేశ్వరస్వామి కళ్యాణం

**సూర్య కోరుట్ల రూరల్**



మండలంలోని గుమ్లాపూర్ గ్రామంలో గుట్టపై వెలసిన శ్రీ వెంకటేశ్వర స్వామి కోవెలలో కళ్యాణం వైభోపేతంగా జరిగింది ఆలయ ధర్మకర్త యాదగిరి, నవీన్ రావు,సవిత దంపతుల ఆధ్వర్యంలో వెంకటేశ్వర స్వామి కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు, ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త యాదగిరి నవీన్ రావు, సవిత దంపతులు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కళ్యాణ మహోత్సవంలో, శ్రీ వెంకటేశ్వర సేవా సమితి సంఘ సభ్యులు సేవా కార్యక్రమాలు చేశారు. విద్యార్థుల భక్తి పాటల నృత్యులు అలరించాయి.మరిగంటి శ్రీ వాత్సవ్ అర్చక బృందం పూజాకార్యక్రమాలు చేశారు.ఇంకా ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొంతం రాజం, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బోయిని పల్లి సత్యనారాయణ,బీసీ సెల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గడ్డ వెంకటేష్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ, కోరుట్ల కేశవ్ హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ దిలీప్ రావు, డాక్టర్ కేశవ్ రావు, నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## హెల్త్ క్యాంప్ ద్వారా రోగ నిర్ధారణ పరీక్షలు చేయడం అభినందనీయం

**- ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్**

**సూర్య జగిత్యాల అర్బన్**



హెల్త్ క్యాంప్ ద్వారా బీద, మధ్య తరగతి ప్రజలకు రోగ నిర్ధారణ పరీక్షలు చేయడం అభినందనీయమని ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ అన్నారు. ఆదివారం జగిత్యాల పట్టణంలోని అద్రి హాస్పిటల్లో సన్ షైన్ హాస్పిటల్ కరీంనగర్, జగిత్యాల పట్టణ కెమిస్ట్ డ్రగిస్ట్ అసోసియేషన్ ఆద్వర్యంలో నిర్వహించిన ఫ్రీ మెగా హెల్త్ క్యాంప్‌లో ఎమ్మెల్యే పాల్గొని స్వయంగా రక్త పరీక్షలు చేపించుకున్నారు. అనంతరం హెల్త్ క్యాంప్ లో సేవలు అందించిన వైద్యులను, సిబ్బందిని సత్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రోగం వచ్చిన తర్వాత కన్నా రాకుండా జాగ్రత్తలు తీసుకోవాల్సి అవకాశం ఉందని అభిప్రాయపడ్డారు. ప్రజలు ప్రతి రోజు శారీరక శ్రమ,వ్యాయామం చేయటం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు అన్నారు.ఈ కార్యక్రమంలో డ్రగ్స్ ఇన్స్పెక్టర్ ఉపేందర్,మాజీ ఐఎంఏ అధ్యక్షులు తాటిపాముల సురేష్, నర్సయ్య, శంకర్, రవీందర్, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని మృతదేహం ఖననం

**సూర్య మెట్‌పల్లి**



మల్లాపూర్ మండలం ముత్యంపేట్ గ్రామ శివారు కాలువలో శనివారం గుర్తు తెలియని మహిళ మృతదేహం లభ్యం కావడంతో సర్కిల్ ఇన్స్పెక్టర్ నిరంజన్ రెడ్డి సంఘటన స్థలాన్ని సందర్శించి మృతదేహాన్ని పట్టణంలోని ప్రభుత్వ సామాజిక ఆసుపత్రి మార్చురీలో భద్రపరచగా మృతదేహం కోసం ఎవరు రాకపోవడంతో సీఐ నిరంజన్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ మోహన్‌ల ఆదేశాలతో మున్సిపల్ సిబ్బంది ఆదివారం ఆ మహిళ మృతదేహాన్ని ఖననం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ జవాన్ ముజీబ్, కానిస్టేబుల్ కిరణ్ కుమార్, మున్సిపల్ సిబ్బంది ఉన్నారు.

## త్రాగు నీటి సమస్య పరిష్కరించాలని ఎమ్మెల్యేకు వినతి

**సూర్య జగిత్యాల**



జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్‌ను ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో ఆదివారం జగిత్యాల డబల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారులు కలిశారు. డబల్ బెడ్ రూమ్ ఇండ్లలో నీటి సమస్య పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే అతి త్వరలో తాగు నీటి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ముందు డబల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారుడు సంతోష్ భక్తి పాటను ఆలపించి తన అభిమానాన్ని చాటుకున్నడు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంతోష్ గాత్రాన్ని మెచ్చి అభినందించారు.

## అపన్న హస్తం కోసం ఎదురుచూపు

**సూర్య జగిత్యాల**



కాళ్లు విరిగి మంచానపడిన ఓ ఆభాగ్యుడు అప్పనహస్తం కోసం ఎదురు చూస్తున్నాడు. జగిత్యాల జిల్లా కథలాపూర్ మండల కేంద్రానికి చెందిన నల్ల రాజం 1993లో కాలికి చిన్న గాయం కాగా అది వికటించి కాలు తొలగించే దాకా చేరింది. దీంతో అంతంత మాత్రంగా ఉన్న కుటుంబ పరిస్థితి అద్వాన్నంగా మారింది. కూలి, నాలి చేసే పరిస్థితి లేకపోవడంతో కథలాపూర్ బస్టాండ్ లో మొక్కజొన్న కంకులు కాల్చుతూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. సాఫీగా సాగుతున్న ఈ క్రమంలో మరోసారి రాజం రోడ్డు ప్రమాదానికి గురయ్యాడు. అప్పటికే కాలు పోగొట్టుకొని ఒంటికాలుతో కాలాన్ని వెల్లదీస్తున్న రాజు ఉన్న ఒక కాలుకు కూడా తీవ్ర గాయం కావడంతో మంచానికే పరిమితమయ్యాడు. అసలే పేదరికంతో మగ్గుతున్న ఆ కుటుంబ పెద్దకు కాలు పోయి మంచానికే పరిమితం కావడంతో ప్రస్తుతం ఆ కుటుంబం ఇంకా ధననీయ పరిస్థితి ఎదుర్కొంటుంది. దయార్థ హృదయంతో ఏదైనా సాయం చేసి తన కుటుంబాన్ని ఆదుకోవాలని కోరుతున్నాడు. 7095005029 అనే నంబర్ కు ఫోన్ పే, లేదా గూగుల్ పే ద్వారా తోచినంత సాయం చేయాలని దాతలకు విజ్ఞప్తి చేస్తున్నాడు.

## కార్మికుల శ్రమను దోపిడీ చేస్తున్న సింగరేణి యాజమాన్యం

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థలో పనిచేసే కాంట్రాక్టు కార్మికుల శ్రమను సింగరేణి యాజమాన్యం దోపిడీ చేస్తుందని ఐఎఫ్టీయూ ఆల్ ఇండియా ప్రధాన కార్యదర్శి టి.శ్రీనివాస్, డివిజన్ అధ్యక్షులు మధునయ్య అన్నారు. భూపాలపల్లి డివిజన్ కమిటీ జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణిలో పెనాల్టీ అనే నల్ల చట్టాన్ని సింగరేణి యాజమాన్యం తీసుకోవచ్చి కార్మికులు ఒక్కరోజు డ్యూటీకి రాకపోతే ఆ కార్మికుడు చేసిన వేతనం నుంచి



720 రూపాయలు నిర్ధాక్షణంగా రికవరీ చేయడానికి యాజమాన్యం పూనుకుందన్నారు. కార్మికులకు చట్టాలను అమలు చేయకుండా, ఎన్రోల్ లీవులు, పండుగ సెలవులు లాంటి చట్టాలు ఉన్నప్పటికీ వాటిని అమలు చేయకుండా పెనాల్టీ పేరిట కార్మికులను ఆర్థికంగా నష్టం చేస్తున్న ఈ నల్ల చట్టాన్ని రద్దు చేయుటకై సింగరేణి కాలనీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్టీయూ) రాష్ట్ర కమిటీ ఇప్పటికే పలు జిఎం ఆఫీసుల ముందు ధర్నాలు నిర్వహించిందన్నారు. ఈ సందర్భంగా భూపాలపల్లి జిఎం కి కూడా వినతి పత్రం ఇచ్చి మాట్లాడమైందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టీయూ రాష్ట్ర అధ్యక్షులు ఐ.కృష్ణ, సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్టీయూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుల వెంకన్న, రాష్ట్ర నాయకులు ఈ. నరేష్, డివిజన్ నాయకులు మల్లేష్, సాగర్, వెంకట్, లక్ష్మి, శ్యామల తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ కుటుంబానికి పి ఆర్ టి యు టి ఎస్ చేయూత

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండలం జాఫర్ ఖాన్ పేట పాఠశాలలో తెలుగు పండితుడిగా పనిచేసిన మిట్టపల్లి సదేశ్వర్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. కాగా సదేశ్వర్ తల్లిదండ్రులు మిట్టపల్లి యేసయ్య దుర్గమ్మలకు పి ఆర్ టి యు టి ఎస్ సంక్షేమ నిధి నుండి క్రియాశీల సభ్యత్వ ఇన్సూరెన్స్ ఒక లక్ష రూపాయలను పెద్దపల్లి జిల్లా కేంద్రంలో జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కర్రు సురేష్, గండు కృష్ణమూర్తి, మండల అధ్యక్షులు ముంజాల హరికృష్ణ గౌడ్‌లు అందజేశారు. సభ్యత్వ నమోదులో భాగంగా సదేశ్వర్ సంఘ క్రియాశీలక సభ్యత్వం తీసుకోవడం జరిగిందని, ఉపాధ్యాయ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పని చేస్తూ, ఉపాధ్యాయులకు అండగా ఉంటూ సంఘ నిర్మాణంలో కీలకపాత్ర పోషిస్తున్న ప్రాథమిక సభ్యులకు తన వంతుగా ఆసరాగా, అండగా ఉండడానికి సంఘం క్రియాశీలక సభ్యత్వ ఇన్సూరెన్స్‌ను కల్పించిందని వరద లిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు అనుముల పోచయ్య, రాష్ట్ర కార్యదర్శి ఆకుల రమేష్, జిల్లా ఉపాధ్యక్షులు పందిపెల్లి సదయ్య, మండల అసోసియేట్ అధ్యక్షులు గుండె కూచయ్య, మాజీ జిల్లా అధ్యక్షులు మోత్కూరి నారాయణ,వివిధ మండలాల సంఘ బాధ్యులు పాల్గొన్నారు.

## ఆ'పూర్వ' విద్యార్థుల సమ్మేళనం

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ మండలంలోని జూలపల్లి గ్రామంలో గల మూర్తి విద్యాలయంలో 1994-2000 సంవత్సరాల మధ్య విద్యాభ్యాసం చేసిన పూర్వ విద్యార్థులు అందరూ కలిసి జూలపల్లి పద్మశాలి సేవా సంఘం భవనంలో ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గతంలో తమకు విద్యాభ్యాసం చేసిన ఉపాధ్యాయులను ఈ కార్యక్రమానికి ఆహ్వానించి వారితో కలిసి ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ క్రమంలో తమ గురువులకు శాలువాలు కప్పి ఆత్మీయ సత్కారం చేశారు. గతంలో విద్యాభ్యాసం సమయంలో గల గత స్మృతులను గుర్తు చేసుకున్నారు. ప్రస్తుతం ఎవరు ఏ స్థానంలో ఉన్నారో.. తెలియజేసుకున్నారు. భవిష్యత్లో ఇలాగే ఒకే విద్యా సంస్థలో కలిసి చదువుకున్న విద్యార్థులమంతా ప్రతి ఏడాది తప్పని సరిగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించుకోవాలని నిర్ణయించుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కుంట వెంకటేశం, బండి శ్రీనివాస్, పిల్లి రాజేశం, శేషం రమేష్ చంద్ర భార్గవ్, సముద్రాల వేణుగోపాల చార్యులు, కోల శ్రీనివాస్, చొప్పరి తిరుపతి, అబ్బిడి రాంరెడ్డి, తీగల మధునయ్య, చిర్రం పోచమల్లు, పెరటి అశోక్ రెడ్డి, బాలూరి పూర్ణచందర్, రమేష్, కొలిపాక శంకర్, వేముల రాజకుమారి, కొలిపాక లక్ష్మి, బి. రాజలింగులతో పాటు అలనాటి విద్యార్థులు పాల్గొన్నారు.

## పల్లవి పాఠశాలలో స్పోర్ట్స్ అకాడమీ ప్రారంభం

**సూర్య-పెద్దపల్లి రూరల్**



పెద్దపల్లి మండలం నిమ్మనపల్లి గ్రామంలోని పల్లవి పాఠశాలలో స్పోర్ట్స్ అకాడమీ కార్యక్రమాన్ని స్థానిక నాయకులతో, పాఠశాల యాజమాన్యంతో కలిసి పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణా రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పిల్లలకు చదువుతోపాటు క్రీడలు కూడా ముఖ్యమని అన్నారు. పాఠశాలలో స్కేటింగ్ రూ.500, బాస్కెట్ బాల్ రూ.500, ఆర్చరీ రూ.500 జావెలిన్ త్రో, అథ్లెటిక్స్ రూ.200, వాలీ బాల్ రూ.500, క్రికెట్ రూ.500, షటిల్ బ్యాడ్మింటన్ ఆటలకు శిక్షణ ఇవ్వనున్నట్లు కరస్పాండెంట్ శోభా రాణి పేర్కొన్నారు. మిగతా వివరాలకు 9849122772, 9676387766, 9676037766 నెంబర్లలో సంప్రదించాలని లేదా నేరుగా పాఠశాలలో కూడా సంప్రదించవచ్చని తెలిపారు. ఈ కార్యక్ర మంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, రాజయ్య, సుల్తానాబాద్ మార్కెట్ చైర్మన్ మినిపల ప్రకాష్ రావు, ప్రిన్సిపాల్ వాణి,పట్టణ మాజీ కౌన్సిలర్ నుగిళ్ల మల్లన్న, పట్టణ అధ్యక్షులు సురేష్ గౌడ్, సంపత్,



బొడ్డు పల్లి శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, పాఠశాల యాజమాన్యం తదితరులు పాల్గొన్నారు.

## జీఎంలను మర్యాదపూర్వకంగా కలిసిన నాయకులు

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థ ఆర్జీ-3 జిఎం నరేంద్ర సుధాకర రావు, ఏపీఏ జిఎం కొప్పుల వెంకటేశ్వర్లు లను సింగరేణి ఎస్సీ ఎస్టీ ఉద్యోగస్తుల సంక్షేమ సంఘం మరియు బీసీ సంక్షేమ సంఘం నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు. సింగరేణి వ్యాప్తంగా ఫిబ్రవరి, మార్చి నెలలకు గాను 72 మిలియన్ టన్నుల నిర్దేశించిన లక్ష్యాన్ని దృష్టిలో పెట్టుకొని బీసీ కార్మిక సోదరులు, ఎస్సీ కార్మిక సోదరులు నిర్దేశించిన లక్ష్యాన్ని చేరుకునేలాగా పనిచేయాలన్నారు. ఉత్పత్తి, ఉత్పాదకత రక్షణతో నిర్దేశించిన లక్ష్యాన్ని చేరుకోవడం మనం బాధ్యతగా వ్యవహరించాలని గుర్తు చేస్తూ ఫిబ్రవరి, మార్చి నెలలకు 22 మస్టర్లకు రూ.1500/- బహుమతి ప్రకటించిన సింగరేణి సిఅండ్ఎండి బలరాంకి కృతజ్ఞతలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జనరల్ సెక్రటరీ అంతోటి నాగేశ్వరరావు, బీసీ సంక్షేమ సంఘం సకినాల సమ్మయ్య, కొత్తగూడెం ఏరియా ఇంచార్జి, ఆర్జీ-3 వైస్ ప్రెసిడెంట్ బత్తుల శంకర్, వి.సుమన్, చోరేపల్లి, నాగరాజు, ఎల్ పి ఫిట్ సెక్రటరీ శంకర్, దయాల్ శర్మ, పాల్గొన్నారు.

## ఘనంగా ప్రణవ్ బాబు వివాహ వార్షికోత్సవ వేడుకలు

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ప్రణవ్-మృణాళిని వివాహ వార్షికోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. సింగాపూర్‌లోని ఆయన ఇంటిలో ఎమ్మెల్సీ అభ్యర్థి వి. నరేందర్ రెడ్డి కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కాజీపేట శ్రీనివాస్, కొల్లూరు కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆదివరాహస్వామి క్షేత్రంలో భక్తుల సందడి

**సూర్య, సెంటినరీ కాలనీ**



పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండలంలోని స్వయంభూగా నల్ల రాతి బండ పై "వరాహ" రూపంలో వెలసిన ఆదివరాహస్వామి క్షేత్రంలో ఆదివారం భక్తుల సందడి నెలకొంది. స్వామి వారి క్షేత్రం చుట్టూ ప్రదక్షిణలు చేసి, అలాగే ఆలయం ఆవరణలో గల సుబ్రహ్మణ్య స్వామి, నాగదేవత, స్వామి వారి పాదముల చుట్టూ ప్రదక్షిణలు చేసి మొక్కులు మొక్కుకున్నారు. మరికొంత మంది భక్తులు తమ కోర్కెలు ఫలించాలని స్వామి వారికి ముడుపులు కట్టారు.హారతి, ఆశీర్వచనాలు తీసుకున్న అనంతరం భక్తులు తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఆలయం ఆవరణలో దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో పలువురు అన్న దాతలు భక్తులకు అన్న ప్రసాదం కార్యక్రమం నిర్వహించారు.

## జూలపల్లి మల్లిఖార్జున స్వామి క్షేత్రంలో భక్త జనుల సందోహం

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ మండలంలోని జూలపల్లి గ్రామంలో గల గత 400 సంవత్సరాల క్రితం వెలసిన మల్లిఖార్జున స్వామి క్షేత్రంలో ఆదివారం అధిక సంఖ్యలో భక్త జనులు తరలివచ్చి స్వామి వారిని దర్శించుకుని, ఆలయం ఆవరణలో పట్నాలు వేసి, బోనాలు పోసి చెల్లింపులు చేశారు. శివసత్తులు పూనకాలతో హోరెత్తించారు. మండలంలోని వివిధ గ్రామాల నుండే కాకుండా ఇక్కడకు దూర ప్రాంతాల నుంచి కూడా పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. ప్రతి బుధ, ఆదివరాల్లో భక్త జనులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి మల్లిఖార్జున స్వామిని దర్శించుకుని తమ మొక్కులు చెల్లించుకుంటారు.

## రామగిరి మండలంలో బీజేపీ శ్రేణుల సంబరాలు

**సూర్య, సెంటినరీ కాలనీ**



ఢిల్లీలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి పార్టీ అఖండ విజయం సాధించడంతో రామగిరి మండలం లో మండల అధ్యక్షుడు కొండు లక్ష్మణ్ ఆధ్వర్యంలో బాణాసంచాలు పేల్చి మిఠాయిలు పంచుతూ విజయోత్సవ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. 27 సంవత్సరాల తర్వాత ఢిల్లీ పీఠాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో బిజెపి పార్టీ కైవసం చేసుకుందని, మూడేసి సార్లు అధికారం దక్కించుకున్న కాంగ్రెస్, ఆమ్ ఆద్మీ పార్టీని ఢిల్లీ ప్రజలు నమ్మలేదని బిజెపి పార్టీకి ఇంతటి ఘన విజయాన్ని అందించిన ఢిల్లీ ప్రజలందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కొత్త కమలాకర్, కందుల రమేష్, సిరారపు వెంకటేష్, కందుల మహేష్, మునుగోటి రాకేష్, గసిరెడ్డి నాగరాజు, జక్కుల అజయ్, కలికోట రమణ చారి, చెల్కల ఆదిత్య, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డును బాగు పర్చండి

**సూర్య, సెంటినరీ కాలనీ**

కమాన్ పూర్ మండలంలోని పెంచికల్ పేట చౌరస్తా నుండి సింగరేణి కారిడార్ రోడ్డు రైల్వే గేట్ వరకు రహదారిని బాగుపరచాలని ఆర్జీ- 2 జీఎం బండి వెంకటయ్యకు కమాన్ పూర్ మండల కేంద్రానికి చెందిన కోలేటి శ్రీనివాస్ వినతి పత్రం అందజేశారు. ఈ రహదారి గుండా కమాన్పూర్ మండలంలోని పెంచికల్పేట, శాలపల్లి, బుర్రకాయల పల్లి, సిద్దిపల్లె, కమాన్పూర్, రొంపికుంట, నాగారం తదితర గ్రామాలకు చెందిన ప్రజలు, ఉద్యోగులు కూడా ప్రయాణిస్తారన్నారు. రహదారి గుంతలమయంగా మారడంతో ఈ రహదారిపై ప్రయాణించే వాహనదారులు అదుపుతప్పి పడిపోతున్నారని, ఈ నేపథ్యంలో త్వరితగతిన రహదారిని బాగు చేయించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. వినతి పత్రంలో పలు గ్రామాల ప్రజల సంతకాలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు.

# ఘనంగా బీర్పూర్ శ్రీ లక్ష్మీనరసింహస్వామి కళ్యాణోత్సవం

**సూర్య బీర్పూర్**

జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలంలోని అతిపెద్ద పుణ్యక్షేత్రం శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం రోజు స్వామి వారి కళ్యాణం కన్నుల పండుగగా ఘనంగా జరిగింది. కళ్యాణ మండపం నందు వేద పండితుల మంత్రోచ్ఛారణలతో శ్రీ లక్ష్మీ నరసింహస్వామి, లక్ష్మీ సమేత కళ్యాణ వేడుకలు వైభవంగా నిర్వహించారు. ఆలయ అధికారి స్వామివార్లకు డీఎస్పీ రఘు చందన్ పట్టు వస్త్రాలను సమర్పించారు. బ్రహ్మోత్సవ వేడుకలలో భాగంగా ఆదివారం జరిగిన కళ్యాణోత్సవ వేడుకలలో కళ్యాణోత్సవం జరుగుతుందంత సేపు భక్త జనం మమేకమై



తిలకించి పులకించిపోయారు. వేద పండితులు ప్రధాన అర్చకులు సంతోషాచార్యులు, చిన్న సంతోష్ ఆచార్యులు, మధు కుమార్ ఆచార్యులు, స్వామి వార్ల పెళ్లి వేడుకలను శాస్త్రోక్తంగా, జీల కర్ర బెల్లం, తాళితంతు,ముత్యాల తలంబ్రాలు, కార్యక్రమాలను సంప్రదాయ పద్ధతిలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. శ్రీ తుంగూరు నివాస బీర్పూర్ లక్ష్మీనరసింహస్వామి గోవిందా గోవిందా అంటూ లక్ష్మీ నరసింహ స్వామి నామస్మరణతో ఆలయ ప్రాంగణం మారు మోగింది. భక్తులు మొక్కలను పెట్టుకొని కళ్యాణం తనివితీరా చూసి ఆనందించి దైవ దర్శనం చేసుకుని పిల్లాపాపల బొద్దు బోధలు చల్లగా ఉండాలని కోరుకున్నారు. కళ్యాణోత్సవం కు విచ్చేసిన భక్తుల సౌకర్యార్థం బీర్పూర్ ఎస్సై కుమారస్వామి ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ కమిటీ అధికారులు ఏవో శ్రీనివాస్ ఆధ్వర్యంలో తగు చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో బీర్పూర్ మండలం మాజీ ప్రజాప్రతినిధులు, పుర ప్రముఖులు, నాయకులు, వివిధ గ్రామాల ప్రజలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## విహార యాత్రల వల్ల వివిధ రంగాల్లో రాణించాలని ఆలోచన కలుగుతుంది

**- జిల్లా పరిషత్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు అర్జున్**

**సూర్య - కథలాపూర్**



ట్విమ్మింగ్ కార్యక్రమాల వల్ల విద్యా ర్థుల్లో పోటీ తత్వం పేరగడమే కాకుండా ఉపాధ్యాయులు, విద్యార్థులను కలవడం వల్ల భవిష్యత్తులో బాగా చదివి వివిధ రంగాల్లో రాణించాలనే ఆలోచన వస్తుందని జిల్లా ప్రజా పరిషద్ కథలాపూర్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు అర్జున్ అన్నారు. ఆదివారం జిల్లా పరిషద్ హైస్కూల్ కథలాపూర్ కాంప్లెక్స్ ఆద్వర్యంలో మండలంలోని 15 ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల నుండి సమ్మేటివ్ అస్సెస్ మెంట్ -1లో టాపర్స్‌గా నిలిచిన 5 వ తరగతిలోని మొదటి ఇద్దరు విద్యార్థులను విజ్ఞాన విహార యాత్రలకు ఎంపిక చేసి భాసర, శ్రీ రాంసాగర్ ప్రాజెక్టు, శ్రీ రాంసాగర్ ప్రాజెక్టు పునర్జీవన పంపు హౌస్, సారంగాపూర్‌లోని హనుమాన్ దేవాలయం లను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులను విహార యాత్రలకు తీసుకెళ్లడం వల్ల వాటి ప్రాముఖ్యతను, వాటి ప్రాచీన కాలంలో చేసిన కట్టడాల విధానంను వంటబుచ్చుకొని బాగా చదివి వివిధ రంగాల్లో రాణించాలని ఆలోచన విద్యార్థుల్లో వచ్చే అవకాశం ఉంటుందని అన్నారు. ఈ విహార యాత్రలో వివిధ పాఠశాలల ఉపాధ్యా యులు మామిడిపెల్లి శ్రీనివాస్ రెడ్డి,ఆల్లె పరమేశ్వర్, రవి, కృష్ణ రావు, సుధాకర్, జగన్, బాలకిషన్, రాజేష్, చంద్ర మౌళి, విజయ్, సాయిరెడ్డి, శేఖర్, రమేశ్, పద్మలత, అరుణ, నాగరాణి, సి ఆర్ పి లు రాజేందర్, గణేష్, విద్యార్థులు ఉన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక

**సూర్య ఎండపల్లి**

ఎండపల్లి మండలంలోని పాత గూడూరులో ఉన్నత పాఠశాల ప్రాంగణంలో అడుగు పెడుతూనే హోదాలను మరిచి ఒకరినొకరు ఆత్మీయంగా పలక రిస్తూ యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. పాత గూడూరు పాఠశాలలో 2001-02 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం కన్నుల పండుగగా మారింది. ఈ సమ్మేళనంలో తమ గురువుల బోధనలు, నాటి చిలిపి చేష్టలను క్రమశిక్షణ పేరుతో గురువుల దండనలు తలుచుకుం టూ సాగిన ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థుల ప్రసంగాలు ఆకట్టుకున్నా యి. విచ్చేసిన తొలుత ప్రధానోపాధ్యాయులు ప్రభాకర్,గురువులు ధర్మా రావు, భద్రయ్య, రాజిరెడ్డి, మూర్తి, అంజయ్య, రాజేశ్వర్, చారి,అలాగే ఆ విద్యా సంవత్సరం చివరి ప్రధానోపాధ్యాయులు ఆనందరావు లను,పూర్వ విద్యార్థులు ఘనంగా సన్మానించుకున్నారు,ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఏక్ మినార్ మజీద్ అధ్యక్షులుగా అక్బర్

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ పట్టణంలోని ఏక్ మినార్ మజీద్‌లో కమిటీ అధ్యక్షులుగా మహమ్మద్ జలాలుద్దీన్ అక్బర్ ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కార్యదర్శిగా ఎండి. హుస్సేన్, కోశాధికారిగా మొహమ్మద్ నవాఖాన్, ఉపాధ్యక్షులుగా సయ్యద్ అంకూష్, మతిన్, హైమత్ ఖాన్, హుస్సేన్, మీర్జా అఫ్జాల్, రామీజ్ అహ్మద్ ఖాన్, షేక్ ఖాజా పాషా, మీర్జాజియా బేగ్, కార్యవర్గ సభ్యులుగా దులేపాషా, షేక్ అజ్జు, ముబారక్, సల్మాన్, ఎండి. ఖాజా పాషా, అక్బర్ హుస్సేన్, అన్వర్, నవాజ్ ఖాన్, షేక్ వసీమ్, సమీర్, షహెల్, తాజ్‌లు ఎన్నికయ్యారు.

## బాధిత కుటుంబాలను పరామర్శ మాజీ మంత్రి

**సూర్య ఎండపల్లి**



మండలంలో పలు గ్రామాల్లో బాధిత కుటుంబాలను మండలంలోని రాజారాంపల్లి గ్రామానికి చెందిన నేరెల్ల నారాయణ, జక్కుల మల్లయ్య, అనారోగ్యంతో మృతి చెందగా,అలాగే ఎండపల్లి మండల కేంద్రానికి చెందిన రోడ్డు ప్రమాదంలో చీకటి వెంకటేష్ మరణించిన విషయం విధితమే,కాగా విషయం తెలుసుకున్న మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ బాధిత కుటుంబాలను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. మాజీ మంత్రి వెంట పార్టీ అధ్యక్షుడు, సింహాచలం జగన్, మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఏలేటి కృష్ణారెడ్డి, మాజీ ఎంపిటిసి సభ్యులు గాజుల మల్లేశం, జానీ, పరందాములు, రాజయ్య, పడిదం వెంకటేష్, నారాయణ, పోడేటి సత్యం తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్, ఆప్ పార్టీ భూస్థాపితం

**సూర్య, కోరుట్ల టౌన్**



ఢిల్లీలో జరిగిన ఎన్నికల్లో అక్కడి ప్రజలు కాంగ్రెస్, ఆప్ పార్టీలను భూస్థాపితం చేసారని బిజెపి రాష్ట్ర సభ్యులు, కోరుట్ల నియోజకవర్గ నాయకులు సురభి నవీన్ అన్నారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఢిల్లీ ఎన్నికల్లో రెండు దశాబ్దాల తర్వాత బిజెపి విజయ దుందుభి మోగించిందని, నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన అభివృద్ధి, సమర్థవంతమైన పరిపాలన విధానానికి ఆకర్షితులైన ఢిల్లీ ప్రజలు మంచి తీర్పును అందించారని,ఇది జాతీయ నాయకుల నుండి సామాన్య కార్యకర్తలు అందరూ కలిసి సాధించిన గొప్ప విజయమన్నారు. కేంద్ర ప్రభు త్వం ప్రవేశపెట్టిన సబ్సిడీ పథకాలను తామే అందిస్తున్న సబ్సిడీలు అని, బిజెపి పాలనేతర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలను మభ్యపెడుతూ కులాలు, మతాల పేరుతో విభజించి పాలిస్తున్నాయని నవీన్ అన్నారు. భారతదేశ ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో మరిన్ని విజయాలు సాధిస్తామన్నారు.

## విద్యార్థులకు నూతన కామన్ డైట్ అందించాలి

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల పట్టణములోని జ్యోతిబా పూలే గురుకుల కళాశాలను జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గౌతమ్ రెడ్డి తనిఖీ చేశారు. హాస్టల్, తరగతి గదులు, నివాస గదులు, మరుగుదొడ్లు పరిసరాలను పరిశీలించారు. విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. కొత్త కామ న్ డైట్ ప్రకారం భోజన వసతి కల్పించడం పై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. హాస్టల్ కు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. సంబంధిత గురుకుల పాఠశాల



ఇన్చార్జి అధికారికి హాస్టల్ నిర్వహణపై పలు సూచనలు చేశారు. సంబంధిత జిల్లా అధికారికి హాస్టల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు.

## ఆధ్యాత్మిక కార్యక్రమాలతోనే భక్తులకు మానసిక ప్రశాంతత

**- ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

**సూర్య - కథలాపూర్**



ఆధ్యాత్మిక కార్యక్రమాల తోనే భక్తులకు ప్రశాంతత చేకూరుతుందని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. ఆదివారం మండలంలోని చింతకుంట గ్రామంలో భగవాన్ శ్రీ సత్యనంద మహర్షి ఆశ్రమ స్వర్ణోత్సవ వేడుకల్లో పాల్గొని మాట్లాడారు. స్వామి వారి ఆశీస్సులతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో, సుఖశాంతులతో వర్ధిల్లాలని, భారత దేశం ఒక ఆధ్యాత్మిక చింతనకు దిక్సూచిగా మారుతుందని అన్నారు. ఈ స్వర్ణోత్సవ ఉత్సవాల్లో వేరు వేరుగా బి ఆర్ ఎస్ సీనియర్ నాయకుడు ఎనుగు మనోహర్ రెడ్డి, బిజెపి కిసాన్ మోర్చ జిల్లా అధ్యక్షుడు కొడిపెల్లి గోపాల్ రెడ్డి మూడు రోజులుగా నిర్వహిస్తున్న చండి యాగంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకుముందు ప్రభుత్వ విప్ పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు చెదలు సత్య నారాయణ, బైర మల్లేశం, నాగం భూమయ్య, దేవేందర్, బజాజ్ మహేష్, లోక నరసారెడ్డి, కాంగ్రెస్, బి ఆర్ ఎస్, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## కుల సంఘ భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్సీకి వినతి

**సూర్య జగిత్యాల**



మల్యాల మండల పద్మశాలి సంఘ సభ్యులు ఎమ్మెల్సీ ఎల్ రమణను జగిత్యాలలోని వారి నివాసంలో ఆదివారం కలిశారు. మల్యాల పద్మశాలి సంఘం భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని వినతిపత్రాన్ని అందజేయగా సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్సీ సంఘ భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు బోడ గోవర్ధన్, ప్రధాన కార్యదర్శి తాటిపాముల రాజేందర్, బండారి అశోక్, ఆడువాల కృష్ణ, గాలిపెల్లి అంజయ్య సంఘ సభ్యులు పార్టీ పట్టణ అధ్యక్షులు గట్టు సతీష్, మాజీ ప్యాక్స్ చైర్మన్ సత్యం రావు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహ నిర్మాణానికి భూమి పూజ

**సూర్య సారంగాపూర్**



సారంగాపూర్ మండలంలోని మట్టపల్లి గ్రామంలో ఆదివారం భారత రత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహా నిర్మా ణానికి జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ భూమి పూజ చేశారు. ఈ ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ అంబేద్కర్ విగ్రహ ఏర్పాటు చేయటం ద్వారా భావి తరాలకు ఆదర్శంగా నిలుస్తారన్నారు. అంబేద్కర్ మార్గంలో నడిచి విద్య,సంస్కారం పెంపొందించి,చెడు అలవాట్లకు దూరంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు శోభన్,ప్రధాన కార్యదర్శి ప్రేమానందం, మండల,గ్రామ నాయకులు గుర్రాల రాజేందర్ రెడ్డి, మనోహర్ రెడ్డి,సొల్లు సురేందర్,డిల్లీ రామారావు,సుధాకర్ రావు,శేఖర్ గౌడ్, నరసింహ రెడ్డి,నారాయణరావు,స్వామి,సాయిలు,జలపతి,ధర్మయ్యా,ప్రసాద్ శాంసన్,శేఖర్, మల్లయ్య,దళిత సంఘం నాయకులు నారాయణ, అడ్వకేట్ లక్ష్మీ నారాయణ, శ్యామ్, దళిత సంఘం నాయకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సిరిసిల్లలో బీజేపీ నాయకుల సంబరాలు

**సూర్య సిరిసిల్ల టౌన్**



ఢిల్లీ రాష్ట్రంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ ఘన విజయం సాధించిన సందర్భంగా సిరిసిల్ల పట్టణ శాఖ అధ్యక్షుడు నాగుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో గాంధీ చౌక్ లో టపాసులు పేల్చి సీట్లు పంపిణీ చేసి సంబరాలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమం మున్సిపల్ మాజీ చైర్మన్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఆడేపు రవీందర్,జిల్లా అధికార ప్రతినిధి నవీన్ యాదవ్,పట్టణ ఉపాధ్యక్షులు చొప్పదండి అంజన్న, ఊరగొండ రాజు,మోర శ్రీహరి, కార్యదర్శి పంపరి అర్జున్ కోశాధికారి చొప్పదండి శ్రీనివాస్ యువ మోర్చా అధ్యక్షుడు వంగ అనిల్, గాజుల వేణు, భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాష్ట్ర బడ్జెట్లో విద్యారంగానికి కనీసం 20 శాతం నిధులు కేటాయించాలి

## - తెలంగాణ విద్యా పరిరక్షణ కమిటీ రాష్ట్ర స్టీరింగ్ కమిటీ సభ్యులు ఎన్. తిరుపతి




**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

తెలంగాణ విద్యా పరీక్ష కమిటీ రాష్ట్ర స్టీరింగ్ కమిటీ పిలుపు మేరకు ఆదివారం రోజున కరీంనగర్ జిల్లా కలెక్టరేట్ వద్ద తెలంగాణ విద్యా పరిరక్షణ కమిటీ, కరీంనగర్ జిల్లా స్టీరింగ్ కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ బడ్జెట్లో 20% నిధులుకేటాయించాలని డిమాండ్ చేస్తూ ప్రదర్శన నిర్వహించడం జరిగింది. దీనికి ముఖ్యఅతిథిగా వచ్చేసిన తెలంగాణ విద్యా పరిరక్షణ కమిటీ రాష్ట్ర స్టీరింగ్ కమిటీ సభ్యులు ఎన్.తిరుపతి మాట్లాడుతూ గత ప్రభుత్వం పదేళ్లలో విద్యారంగానికి అరకొర నిధులను కేటాయించి పాఠశాల విద్యా రంగం నుండి విశ్వవిద్యాలయ స్థాయి వరకు విద్యారంగాన్ని పూర్తిగా విస్మరించిందని తద్వారా నాణ్యత ప్రమాణాలు పడిపోయాయని ప్రస్తుత ప్రభుత్వం 2025-2026 కోసం ప్రవేశపెట్టబోయే బడ్జెట్లో విద్యారంగానికి కనీసం 20% నిధులు కేటాయించి అట్టి నిధులను పూర్తిగా ప్రభుత్వ విద్యారంగానికి వినియోగించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.తెలంగాణ విద్యా పరిరక్షణ కమిటీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎం.రఘుశంకర్ రెడ్డి మాట్లాడుతూ దేశంలో ఇతర రాష్ట్రాలు విద్యకు వారి వారి బడ్జెట్లలో కేటాయించిన 14.7%లో సగం కన్నా తక్కువగా కేవలం 7.3% నిధులు మాత్రమే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యకు కేటాయించిందని ఈ కేటాయింపులు తక్కువగా ఉండటం వల్లనే విద్యా నాణ్యతలో పర్ఫామెన్స్ గ్రేడింగ్ ఇండెక్స్ ప్రకారం మొత్తంగా రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు 36 ఉంటే అందులో తెలంగాణ రాష్ట్రం 35వ స్థానానికి దిగజారిందని కళాశాలల్లో, విశ్వవిద్యాలయాల్లో మౌలిక వసతులు వనరులు లేక బోధన, బోధనేతర సిబ్బంది నియామకాలు లేక విద్యా ప్రమాణాలు అడుగంటిపోతున్నాయని మరో వైపు విద్యారంగంలో ప్రైవేటీకరణ, కార్పొరేటీకరణ చాలా వేగంగా జరుగుతోందని విద్యా రంగంతో ప్రత్యక్ష సంబంధం కల్గిన ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు అనగా ప్రజలు ఉద్యమించడం ద్వారానే ప్రభుత్వ విద్యారంగాన్ని పరిరక్షించుకోగలుగుతామని అన్నారు. తెలంగాణ విద్యా పరిరక్షణ రాష్ట్ర కమిటీ సభ్యులు వి.రాజిరెడ్డి మాట్లాడుతూ దేశంలో భీమారు రాష్ట్రాలుగా పిలువబడుతున్న ఉత్తర ప్రదేశ్ 13%, రాజస్థాన్ 18%, మధ్యప్రదేశ్ 16%, బీహార్ 18.4% విద్య కు కేటాయించాయి. అలాగే దక్షిణాది రాష్ట్రాలలో కూడా తమిళనాడు 13.4%, కేరళ 14.8%, కర్ణాటక 12.9%, చివరికి ఆంధ్రప్రదేశ్ కూడా 12.75% ఖర్చుపెట్టగా కేవలం తెలంగాణ రాష్ట్రం మాత్రమే విద్యకు 7.3% కేటాయించడం వల్ల పాఠశాల అభివృద్ధికి కోసం అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించే పాఠశాల అభివృద్ధి పనులు కూడా పూర్తి కాలేదని, మధ్యాహ్న భోజనం నాణ్యత లేదని కావున విద్యారంగాన్ని ప్రాధాన్యతా రంగంగా గుర్తించి రాబోయే బడ్జెట్లో విద్యారంగానికి 20% నిధులు కేటాయించాలని, పాఠశాల స్థాయి నుండి యూనివర్సిటీ స్థాయి వరకు బోధన, బోధనేతర సిబ్బంది ఖాళీలు పూరించాలని, ప్రతి సంవత్సరం వేసవి సెలవులలో బదిలీలు పదోన్నతులు నియామకాలు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ తెలంగాణ విద్యా పరిరక్షణ కమిటీ నిర్వహించిన ప్రదర్శనలో తె.వి.ప.క.రాష్ట్ర స్టీరింగ్ కమిటీ సభ్యులు టిపిటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్.తిరుపతి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మరియు డిటిఎఫ్ రాష్ట్ర పూర్వ అధ్యక్షులు ఎం.రఘుశంకర్ రెడ్డి,డిటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వి.రాజిరెడ్డి, డిటిఎఫ్ రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ పి.ఈశ్వర్ రెడ్డి, డిటిఎఫ్ రాష్ట్ర పూర్వ అధ్యక్షులు కె.నారాయణ రెడ్డి, పూర్వ కార్యదర్శి కె. చంద్రమౌళి, పూర్వ ఆడిట్ కమిటీ కన్వీనర్ డి.ఏసురెడ్డి,టిపిటిఎఫ్ రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు జానకి దేవి.తెలంగాణ విద్యా పరిరక్షణ కమిటీ, కరీంనగర్ జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యులు మరియు డిటిఎఫ్,టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఆవాల నరహరి, జంకె రాంచంద్రారెడ్డి, తూముల తిరుపతి, వేల్పుల బాలయ్య, డిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు కె.రాజమౌళి, కార్యదర్శి ఎస్.అంజయ్య, డిటిఎఫ్,టిపిటిపిటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్లు అర్కాల శ్రీనివాస్, టి.తిరుపతి, బి.రమేష్, టిపిటిఎఫ్ జిల్లా పూర్వ ప్రధాన కార్యదర్శి ఆర్.చంద్రశేఖర్, సీనియర్ ఉపాధ్యాయ నాయకులు కోల రాజమల్లు, డిటిఎఫ్ మండలాల ప్రధాన బాధ్యులు, కార్యకర్తలు హాజరయ్యారు.

# ఘనంగా ఎక్స్ ప్లోరిక పాఠశాల "బిన్నువ" వార్షికోత్సవ వేడుకలు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



స్థానిక జ్యోతినగర్‌లోని పారమిత ఎక్స్ ప్లోరిక పాఠశాల వార్షికోత్సవాలు పద్మనగర్ పారమిత హెరిటేజ్ పాఠశాలలో "బిన్నువ " అనే పేరుతొ ఘనంగా జరిగాయి. జీవితంలో ప్రతి దశలో మన ఆలోచనలు, అభిప్రాయాలు, ధృవీకరణలు మారిపోతుంటాయి. బాల్యంలో పల్లవించు ఆలోచనలు, యువవయస్సులో ఏర్పడే కలలు, మధ్య వయస్సులో బాధ్యతలు, వృద్ధాప్యంలో ఉండే అంతర్గత శాంతి - అన్నీ మన ఆలోచనల పరిణామాన్ని నిరూపిస్తాయి. "బిన్నువ" కార్యక్రమం ఈ మార్పులను ప్రతిబింబించటానికి రూపొందించబడింది.ఈ కార్యక్రమంలో భాగంగా మనిషి జీవితం యొక్క ప్రతి దశను ప్రతిబింబించేలా విద్యార్థులు సృజనాత్మక ప్రదర్శనలు, కళాత్మక నృత్యాలు, నాటకాలు, శాస్త్రీయ సంగీత ప్రదర్శనల ద్వారా తల్లిదండ్రులకు తెలియజేసారు. ఈ కార్యక్రమములో భాగంగా పాఠశాల చైర్మన్ డా .ఇ.ప్రసాద్ రావుగా మాట్లాడుతూ "బిన్నువ" కార్యక్రమం ద్వారా విద్యార్థులకు జీవితంలో ఆలోచనల మార్పు గురించి అవగాహన కల్పించడం, వారి భావోద్వేగాలను, సృజనాత్మకతను ప్రదర్శించడానికి ఒక మంచి వేదికను అందించడం పాఠశాల ప్రధాన ఉద్దేశ్యం.విద్యార్థులలో ధృడమైన ఆలోచనా శక్తి, సానుకూల దృక్పథం, వ్యక్తిత్వ అభివృద్ధి చాల ముఖ్యము అని తెలిపారు.ఈ వార్షికోత్సవంలో పాఠశాల డైరెక్టర్స్ ప్రసూన, రశ్మిత, ప్రాచి, అనుకర్, వినోద్ రావు, రమణ, వి యు యం.ప్రసాద్, హనుమంతరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శర్మిష్ఠ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసారు.



## కరీంనగర్ ఫిలిం సొసైటీ ఆధ్వర్యంలో రేణికుంట రాములు సంస్మరణ సభ

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కరీంనగర్ ఫిలిం సొసైటీ వ్యవస్థాపకంలో ఒకరైన రేణికుంట రాములు అకాల మరణం పట్ల కరీంనగర్ ఫిలిం సొసైటీ సంతాపం వ్యక్తం చేస్తూ సంస్మరణ సభ నిర్వహించింది. కార్యక్రమంలో రేణికుంట రాములు కుమారులు సతీష్ కుమార్ శ్రీధర్ బాబుచే వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది.ఈ సంద ర్భంగా కపిసో అధ్యక్షులు పొన్నం రవిచంద్ర మాట్లాడుతూ రేణికుంట రాములు వివిధ హోదాల్లో సంస్థ అభివృద్ధికి చేసిన సేవలను కొనియాడా రు. ఈ సందర్భంగా రాములు మృతి పట్ల తీవ్ర సంతాపం వ్యక్తం చేస్తూ వారి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు.కార్యక్రమంలో వరాల మహేష్ మాట్లాడుతూ వారిద్దరూ కలిసి చేసిన సేవలను గుర్తుచేసుకొని సంతాపం వ్యక్తం చేశారు. ఉప్పల రామేశం, చింతకింది వేణుగోపాల్, ఆనంద్ మాట్లాడుతూ ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఫిలిం సొసైటీ కార్యదర్శి లక్ష్మీ గౌతమ్ కోశాధికారి అనిల్ కుమార్ ఉపాధ్య క్షులు కోల రామచంద్రారెడ్డి జాయింట్ సెక్రెటరీలు తొడుపునూరి దశరథం కొమరవెల్లి వెంకటేశం సభ్యులు రమేష్, లక్ష్మణ్ కుమార్,ఉప్పుల రఘు రాం, గాజు నాగభూషణం సదాశ్రీ, వారి కుటుంబ సభ్యులతోపాటు కరీంనగర్ ఫిలిం సొసైటీ లైఫ్ మెంబర్స్ పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి అబాకస్ పోటీల్లో శ్రీ సాయి వివేకానంద విద్యార్థుల ప్రతిభ

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



రైసింగ్ నాలెడ్జ్ ఎడ్యుకేట్ సొల్యూషన్ వారి ఆధ్వర్యంలో ఆదివారం రోజున, నిర్వహించిన జిల్లా స్థాయి అబాకస్ మరియు వేదిక్ మ్యాథ్స్ పోటీలు కరీంనగర్ పట్టణం లోగల వివేకానంద డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో నిర్వహించారు. ఈ పోటీలో వివిధ పాఠశాలల నుండి 400 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పోటీలలో జూలపల్లి మండలంలోని కాచాపూర్ గ్రామంలో గల శ్రీ సాయి వివేకానంద విద్యాలయం విద్యార్థులైన సందణవేని హర్షిత్, నారగోని భాగ్య శ్రీ జిల్లా స్థాయిలో రెండవ, మూడవ స్థానం సాధించారు.జిల్లాస్థాయిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపాల్ గోనె పరశరాములు గారు, రైసింగ్ నాలెడ్జ్ ఎడ్యుకేట్ యొక్క జిల్లా అసోసియేట్ పార్ట్నర్ శ్రీనివాస్, సిద్ధార్థ బహుమతులు ఇచ్చి విద్యార్థులని అభినందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చందా శ్రీనివాస్, వివేకానంద డిగ్రీ అండ్ పీజీ కళాశాల ప్రిన్సిపాల్ హాజరయ్యారు.

## కొండగట్టు అంజన్నను దర్శించుకున్నఎమ్మెల్సీ కవిత

**- బేతల స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు**

**సూర్య మల్యాల**



ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు ఆంజనేయస్వామి వారిని ఆదివారం ఎమ్మెల్సీ కల్వకుంట కవిత దర్శించుకున్నారు.అంతకుముందు బేతాళ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్, మాజీ జడ్పీ చైర్ పర్సన్ దావా వసంత, మాజీ జెడ్పిటిసి రామ్మోహన్ రావు, సింగిల్ విండో చైర్మన్ లు సాగర్ రావు, మధుసూదన్ రావు, టిఆర్ఎస్ మండల అధ్యక్షులు జనగం శ్రీనివాస్,ముత్యంపేట మాజీ సర్పంచ్ బద్దం తిరుపతిరెడ్డి పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక

**సూర్య సిరిసిల్ల టౌన్**



ఇక్కడే పుట్టి..ఇక్కడే పెరిగి.. ఎక్కడెక్కడో స్థిరపడ్డ వాళ్లంతా 56 సంవత్సరాల తర్వాత ఒక్కచోట చేరిన అపూర్వ ఘట్టం సిరిసిల్లలో చోటు చేసుకుంది.56 సంవత్సరాల క్రితం కలిసి చదువుకున్న బాల్య మిత్రులందరికీ ఒక్కచోట చేరిన అపూర్వ సంఘటన ఇది.సిరిసిల్ల పట్టణంలోని ఏకైక బాలుర హై స్కూల్ లో 1969 -సంవత్సరంలో పదవ తరగతి, ఇంటర్మీడియట్ వరకు చదువుకున్న బాల్య మిత్రులందరికీ ఒక్కచోట కలిసిన ఆత్మీయ సమ్మేళన మీది.56 సంవత్సరాల తర్వాత బాల్యమిత్రులంతా ఒక్కచోట చేరారు.ఒకరినొకరు ఆలింగనం చేసుకొని వారి బాగోగులను అడిగి తెలుసుకున్నారు.ప్రస్తుతం వారు చేస్తున్న వృత్తి కుటుంబ వివరాలను ఒకరినొకరు షేర్ చేసుకున్నారు.మరోవైపు అప్పుడు పాఠాలు బోధించిన గురువులను పూలమాలలు శాలువాలతో సత్కరించుకొని తమ ప్రేమాభిమానా న్ని చాటుకున్నారు.56 సంవత్సరాల క్రితం పాఠాలు బోధించిన వెంకటేశం,తోడ వెంకట్రావు, మలుపు ముత్యం రెడ్డి,ఎన్సిసి నారాయణలను ఆహ్వానించి ఘనంగా సత్కరించారు.56 సంవత్సరాల తర్వాత బాల్య మిత్రులందరికీ వారి ఆనందానికి అవధులు లేకుండా పోయాయి చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఉత్సాహంగా రోజంతా గడిపారు.

## ఢిల్లీ ప్రజలు కాంగ్రెస్ కు ఇష్టమైన గాడిద గుడ్డే చేతికి ఇచ్చారు

**- బిజెపి మండల అధ్యక్షులు కంది రాజీ రెడ్డి**

**సూర్య-మానకొండూర్**



ఢిల్లీ రాష్ట్రంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో బిజెపి ఘన విజయం సాధించడం పట్ల బిజెపి మానకొండూర్ మండల అధ్యక్షులు కంది రాజీ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. శనివారం అసెంబ్లీ ఎన్నికల ఓట్లు లెక్కింపు ఫలితాలు వెలువడిన సందర్భంగా కంది రాజీ రెడ్డి ఆదివారం పత్రికా సమావేశంలో మాట్లాడుతూ ఢిల్లీ ప్రజలు కాంగ్రెస్ పార్టీకి ఇష్టమైన గాడిద గుడ్డు చేతికి ఇచ్చారని ఎద్దేవా చేశారు. అధికారం కోసం కాంగ్రెస్ పార్టీ కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల ఎన్నికల్లో ఉచిత పథకాలను ప్రవేశపెట్టి అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు చేయకపోవడంతో దేశవ్యాప్తంగా ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వచ్చిందన్నారు. 10 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా పనిచేసిన కేజ్రీవాల్, ఆప్ పార్టీ ముఖ్య నేతలు ఓడిపోవడం అవినీతి చేశారనడానికి నిదర్శనమని అన్నారు. ఢిల్లీ ప్రజలకు, ఢిల్లీ బిజెపి కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ సారథ్యంలో తెలంగాణలో కూడా రాబోయేది బిజెపి సర్కారేనని ధీమా వ్యక్తం చేశారు.

## రేషన్ కార్డుల పేరిట తెలంగాణ ప్రభుత్వం కాలయాపన చేస్తుంది

**- బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు సిరికొండ శ్రీనివాస్**

**సూర్య చందుర్తి**



తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రేషన్ కార్డులు ఇస్తామని చెప్తూ కాలయాపన చేస్తుందని బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు సిరికొండ శ్రీనివాస్ అన్నారు. ఆదివారం ఆయన మండల కేంద్రంలో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలు చెప్పి తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చి ప్రజా పాలన అని చెప్పుకొని ప్రజల కోసం పనిచేస్తున్నాం ఇది పేద ప్రజల ప్రభుత్వం అని చెప్పి ప్రజలను పూర్తిగా మోసం చేస్తూ మభ్యపెడుతూ రేషన్ కార్డులు ఇస్తామని అలాగే రైతు భరోసా ఇస్తామని రైతులకు రుణమాఫీ చేస్తామని ఏ ఒకటి కూడా అమలు చేయకుండా పబ్బం గడుపుకుంటూ తెలంగాణ రాష్ట్రంలో పూర్తిగా ప్రజలను మోసం చేస్తూ ఈ కాంగ్రెస్ పార్టీ మోసపూరితమైన హామీలతో అధికారంలోకి వచ్చింది. ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయక ప్రజలను మోసం చేస్తుంది. ఇటువంటి మోసపూరిత కాంగ్రెస్ ప్రభుత్వాన్ని రానున్న ఎమ్మెల్సీ ఎలక్షన్లో కానీ స్థానిక సంస్థలు జెడ్పిటిసి,ఎంపిటిసి, సర్పంచి,వార్డ్ మెంబర్ల ఎలక్షన్ లో కాంగ్రెస్ పార్టీకి గుణపాఠం చెప్పాలన్నారు.

# లక్షల ఎకరాలు దాటిన వరి సాగు....

**సూర్య వీర్నపల్లి**

వీర్నపల్లి సమృద్ధిగా సాగునీరు లభించడంతో అన్నదాతలు, యాసంగిలో కూడా వరి పంటపైనే దృష్టి సారిం చారు. దీంతో ఇతర ఆరు తడి పంటల సాగు విస్తీర్ణం గణనీయంగా పడిపోయింది. ఇప్పటి వరకు జిల్లాలో వరిసాగు 1,74,070 ఎకరాలకు చేరింది. సాధారణంగా ఫిబ్రవరి రెండో వారం వరకు వరినాట్ల ప్రక్రియ కొనసాగుతుంది. యాసంగిలో వ్యవసాయ శాఖ అధికారులు వేసిన పంటల సాగు కార్యాచరణ ప్రణాళిక ప్రకారంగా 38 శాతం పైగా పూర్తయినట్లు. చెబుతున్నారు. ఈ వరి సాగు విస్తీర్ణం పరంగా చూస్తే ఇల్లంతకుంట మండలం ప్రథమ స్థానంలో. ఉండగా తంగళ్లపల్లి మండలం ద్వితీయ స్థానంలో నిలిచింది. మరికొద్ది రోజుల్లో వరినాట్లు పూర్తయ్యే అవకాశమున్నట్లు వ్యవసాయశాఖ అధికారులు చెబుతున్నారు. జిల్లాలో బోరుబావులు, బావులు (ఓపెన్ వెల్స్) వ్యవసాయానికి ప్రధాన ఆధారంగా నిలుస్తున్నాయి. సరిపడా నీరు లభిస్తుండటంతో వరిసాగు విస్తీర్ణం పెరుగుతోంది. ఈ యాసంగిలో ఈ నెల 4 వరకు జిల్లాలో అన్ని రకాల పంటలు 1,77,004 ఎకరాల్లో సాగైనట్లు, వ్యవసాయశాఖ అధికారులు తెలిపారు. గత వానాకాలం సీజన్లో సన్నరకాల వడ్లకు ప్రభుత్వం క్వింటాల్కు రూ.500 బోనస్ చెల్లించ డంతో ఈ యాసంగిలో అత్యధిక విస్తీర్ణంలో రైతులు సన్నరకాలను సాగు చేశారు. ఆరుతడి పంటలు, కూరగాయలు, పప్పు దినుసులు, వాణిజ్యం తదితర పంటల సాగు అంతంత మాత్రంగాన్నే గోధుమ 52, మొక్కజొన్న 1,498, ఉలవలు 0.1, పెసర 8.2, బబ్బెర 5 శనగ 180, వేరుసెనగ 25.2, నువ్వులు 135, పొద్దుతిరుగుడు 1,011 ఎకరాల్లో సాగు చేశారు.

**జిల్లాలో మండలాల వారీగా వరిసాగు (ఎకరాల్లో)**

| | |
|---|---|
| గంభీరావుపేట | 18,000 |
| ఇల్లంతకుంట | 24,000 |
| ముస్తాబాద్ | 20,000 |
| సిరిసిల్ల | 4,500 |
| తంగళ్లపల్లి | 18,500 |
| వీర్నపల్లి | 6,520 |
| ఎలారెడ్డిపేట | 16,850 |
| బోయినపల్లి | 12,400 |
| చందుర్తి | 16,000 |
| కోనరావుపేట | 17,800 |
| రుద్రంగి | 4,600 |
| వేములవాడ | 4,600 |
| వేములవాడ రూరల్ | 10,300 |



## పది ఎకరాల్లో సన్నరకాలు...



నేను పది ఎకరాల్లో సన్నాలు, నాలుగు ఎకరాల్లో దొడ్డు రకాల వరి సాగు చేశాను. సాగునీటికి ఇబ్బంది. లేదు. గత వానాకాలంలో నాలుగు ఎకరాల్లో సన్నాలు వేశాను. దిగుబడి బాగానే వచ్చింది. ప్రభుత్వం అందించిన బోనస్ సుమారు రూ.48 వేలు వచ్చింది. ఈసారి కూడా బోనస్ ఎక్కువగా వస్తుందని ఆశిస్తున్నాను..

**- బండారి మహేష్, యువ రైతు, మద్దిమల్ల**



## మత్స్యగిరింద్రుని దర్శించుకున్న నరేందర్ రెడ్డి ...

**శంకరపట్నం / కరీంనగర్ ప్రతినిధి**

మండల పరిధిలోని కొత్తగట్టు మత్స్య గిరింద్ర స్వామిని ఆదివారం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి, ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి దర్శించుకున్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఆయన మత్స్య గిరింద్ర స్వామి ఆశీస్సులు తీసుకున్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన ఆయనకు అర్చకులు వేద ఆశీర్వచనాలు అందించారు. అనంతరం ఆలయ చైర్మన్ ఉప్పుగల్లు మల్లారెడ్డి నరేందర్ రెడ్డిని శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ ప్రైవేట్ పాఠశాల కరస్పాండెంట్ మాడ రాజిరెడ్డి,కొండల్ రెడ్డి కాంగ్రెస్ నాయకులు మహేందర్ రెడ్డి, సాగర్, గరిక ప్రభాకర్,తదితరులు ఉన్నారు.

## అక్రమంగా ప్రజా పంపిణీ బియ్యాన్ని రవాణా చేస్తున్న వ్యక్తులపై కేసు నమోదు

**సూర్య మంథని రూరల్**



మంథని పట్టణం నుండి అక్రమంగా ప్రజా పంపిణీ బియ్యాన్ని రవాణా చేస్తున్న వ్యక్తులపై కేసు మంథని ఎస్ఐ కేసు నమోదు చేసినట్టు పేర్కొన్నారు. .వివరాల్లోకి వెళ్తే ఆదివారం అక్రమంగా ప్రజా పంపిణీ బియ్యాన్ని రవాణా చేస్తున్నారని అందిన సమాచారం మేరకు మంథని పోలీస్ మరియు మంథని సివిల్ సప్లయర్ ఇన్స్పెక్టర్,నాగారం గ్రామ శివారు వద్ద వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా అనుమానాస్పదంగా వస్తున్నటువంటి ఆటో ట్రాలీ ఆపి తనిఖీ చేయగా అందులో ప్రజా పంపిణీ బియ్యం 20 ప్లాస్టిక్ సంచులలో ఎటువంటి అనుమతులు లేకుండా రవాణా చేస్తున్నారు. ఇట్టి బియ్యం గురించి డ్రైవర్ను అడగగా తన పేరు కుర్ర సమ్మయ్య తండ్రి :బుచ్చయ్య,లైన్ గడ్డ మంథని అని తెలిపినాడు. తను ఆటో నడపడానికి డ్రైవర్ గా వచ్చినట్లు తెలియజేసి,తను కాసు ఒదేలు మరియు వారి కుమారుడైన కాసు రాజు,బిట్టుపల్లి అని చెప్పిన విధంగా మహారాష్ట్ర లోని సిరివంచకు తరలిస్తున్నట్లు తెలియజేసినాడు .ఇట్టి రేషన్ బియ్యంను అక్రమంగా తరలిస్తున్నటువంటి వారిపై కేసు నమోదు చేసినట్టు మంథని ఎస్ఐ ఒక ప్రకటనలో తెలియజేశారు.

## మనస్థాపంతో వలస కూలి ఆత్మహత్య

**సూర్య గంగాధర**

మధ్యప్రదేశ్ ష్టానికి చెందిన వలస కూలి ఆదివారం ఆత్మహత్య చేసుకున్నట్లు గంగాధర ఎస్సై నరేందర్ రెడ్డి తెలిపారు. వివరాలు ప్రకారంగా రాజకుమార్ పటేల్ ( 25 ) గత కొద్దికాలంగా ఒద్యారం గ్రామ శివారులోని ఎస్వీజీ గ్రానైట్ క్వారీలో కూలిగా పనిచేస్తున్నట్లు తెలిపారు. గత వారం పది రోజుల నుంచి కూలీ పని ఇష్టం లేక ఇంటికి వెళ్తానని తన తల్లిదండ్రులకు ఫోన్ చేయగా పనిలో ఉండాలని ఇంటికి రావద్దని తెలియజేయగా, మనస్తాపం చెంది, ఎవరు లేని సమయంలోనే క్వారి దగ్గర్లోని వేప చెట్టుకు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు పేర్కొన్నారు. మృతుని తమ్ముడు కన్యలాల్ పటేల్ ఫిర్యాదు మేరకు దరఖాస్తు తీసుకొని కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించినట్లు తెలిపారు.

# అక్రమ నిర్మాణానికి అడ్డే లేదు..

## - ఫిర్యాదులు వచ్చిన చర్యలు శూన్యం...

**సూర్య మెట్పల్లి:-**

రాజకీయ నాయకులు, అధికారుల అండదండలతో మెట్పల్లి పట్టణంలో దర్జాగా అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయన్న విమర్శలున్నాయి. పట్టణంలో ఎక్కడ చూసినా అక్రమ నిర్మాణాలు దర్శనమిస్తున్నాయి. ఇటీవల పట్టణంలో జాతీయ రహదారిని ఆనుకొని ఓ వ్యక్తి ఎటువంటి అనుమతులు లేకుండా బారి షెడ్డు నిర్మాణం చేపట్టాడు. అయితే ఆ షెడ్డుకు నోటీసులు ఇచ్చిన అధికారులు తూతూ మంత్రంగా ఫైన్ వేసి చూసి చూడనట్లు వదిలేశారు. దీంతో ఆ వ్యక్తి ఆ షెడ్డు ను ఆనుకొని మరొక షెడ్డు నిర్మాణం చేపట్టాడు. ఆ నిర్మాణం విషయంలో అధికారులకు బారి మొత్తంలో డబ్బులు సమర్పించుకోవడం తో అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోలేదని చర్చ జరుగుతుంది. ఇదిలా ఉంటే జాతీయ రహదారికి అతి సమీపంలో ఓ చర్చ్ కు దగ్గర మరో వ్యక్తి అనుమతులు లేకుండా పాత భవనంపై నూతనంగా నిర్మాణం చేపట్టాడు. పట్టణంలోని వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయం రోడ్డులో కటిక గల్లీలో మరో వ్యక్తి అనుమతులు లేకుండా పాత భవనంపై నూతనంగా నిర్మాణం చేపట్టాడు. కృష్ణ వేణి ట్యాలెంట్ స్కూల్ గల్లీలో మరో వ్యక్తి గత మూడు నెలల క్రితం సెట్ బ్యాక్ లేకుండా రోడ్డును ఆనుకొని నిర్మాణం చేపట్టాడు ఈ నిర్మాణం పై పలుమార్లు ప్రజలు ఫిర్యాదులు చేసిన అధికారులు చర్యలు తీసుకోవడం లేదని అంటున్నారు. పాత ప్రగతి స్కూల్ బిల్డింగ్ ను ఆనుకొని డ్రైనేజ్ పై మున్సిపల్ కు మార్ట్గేజ్ చేసిన స్థలంలో ఎలాంటి అనుమతులు లేకుండా మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టాడు. వీటిపై పలువురు ఫిర్యాదులు చేసిన అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని విమర్శలు ఉన్నాయి. అయితే ఏదైనా పేపర్ లో వార్తలు ప్రచురితం అయితే లేదా ఎవరైనా ఫిర్యాదులు చేస్తే అధికారులు నోటీసులు జారీ చేస్తూ అందినకాడికి దండుకొని అక్రమ నిర్మాణాలపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ప్రజలు బహిరంగనే చర్చించుకుంట ున్నారు. ఈ అక్రమ నిర్మాణాల పై కమిషనర్ ను వివరణ కోరగా అక్రమ నిర్మాణదారులకు నోటీసులు జారీ చేస్తున్నామని రెగ్యులర్ టౌన్ ప్లానింగ్ అధికారి లేకపోవడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు.





# పట్టభద్రుల సమస్యల పరిష్కారానికి శక్తివంచన లేకుండా పోరాటం చేస్తా

## - ఎమ్మెల్సీ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణ - మద్దతు ప్రకటించిన ప్రైవేట్ టీచర్స్, లెక్చరర్స్ అసోసియేషన్



**సూర్య హుజూరాబాద్**

పట్టభద్రుల సమస్యల పరిష్కారానికి శక్తివంచన లేకుండా పోరాటం చేస్తానని, మీ సమస్యలను పరిష్కరింపచేస్తు పట్టభద్రులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో నిత్యపోరాటం చేసే తనను ఈ ఎన్నికల్లో ఆశీర్వదించి ఆదరించాలని పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణ కోరారు. ఆదివారం ఆయన హుజూరాబాద్, జమ్మికుంటలో నిర్వమించిన ఆత్మీయ సమ్మేళనాల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సమ్మేళనాల్లో ఆయన మాట్లాడుతూ ప్రపంచ చరిత్రలో ఎక్కడ లేని ఎలక్షన్లు చూసిన , బై ఎలక్షన్లను బైపాస్ సర్జరీ చేసిన పట్టభద్రులు ప్రపంచంలో ఎక్కడ లేనివిధంగా ఒక ఓటుకు పదివేల చొప్పున మిమ్మల్ని ప్రలోభలకు గురిచేసినప్పటికి అప్పుడున్న ప్రభుత్వా నికి బుద్ధి చెప్పిన నేపథ్యం జమ్మికుంట, హుజూరాబాద్ ప్రాంతావాసులకు ఉంది. ఇప్పుడు కూడ మీ తీర్పు అదే రూపంలో, అదే కోణంలో పునరావృతం కావాలన్నారు. పట్టభద్రులకు అనేక సమస్యలున్నాయి. విద్యావ్యాపారం చేసే వారికి పట్టభద్రుల సమస్యలపై ఎలాంటి అవగాహన లేదు. తమ విద్యావ్యాపారాన్ని పెంచుకోవడానికి, పేద, మధ్యతరగతి విద్యార్థుల నుండి అధిక ఫీజులు వసూలు చేసి సంపాధించిన ఆస్తులను కాపాడుకోవడానికే రాజకీయాల్లోకి వచ్చిన వ్యక్తులు ఇప్పుడు పట్టభద్రుల గురించి మాట్లాడడం సిగ్గుచేటన్నారు. తన విద్యాసంస్థలో పని చేస్తున్న వారికి తక్కువ జీతాలు ఇస్తు వారి పొట్టలు కొడుతూ వెట్టిచాకిరి చేయించుకున్న వ్యక్తులు ఇప్పుడు పట్టభద్రులు, నిరుద్యోగుల గురించి, వారి సమస్యల గురించి మాట్లాడడాన్ని ఆయన ఎద్దేవా చేసారు. విద్యారంగ ప్రొఫెసర్గా పట్టభద్రుల సమస్యలపై సంపూర్ణ అవగాహన ఉండి వారి సమస్యల పరిష్కరానికి ప్రశ్నించే గొంతుకగా మారి ఈ ఎన్నికల బరిలో నిలిచిన తనను ఆదరించి ఆశీర్వదించాలని కోరారు. మీరు ఉన్నరనే భరోసాతో తన 19 సంవత్సరాల ప్రభుత్వ ఉద్యోగ జీవితానికి రాజీనామా చేసి నిరుద్యోగులు, ఉద్యోగులు, యువత పక్షాన ప్రశ్నించే గొంతుకనై వారి సమస్యలను పరిష్కరింప చేసేందుకు రాజకీయాల్లోకి వచ్చి గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల బరిలో నిలిచాన్నారు, యువతకు, నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించేలా శక్తివంచన లేకుండా కృషి చేస్తానని మాటిచ్చారు. దయ్యాలు వేదాలు వల్లించినట్లుగా విద్యా వ్యాపారంలో కోట్లాది రూపాయలు సంపాదించిన వ్యక్తులు ఇప్పుడు నిరుద్యోగులు, పట్టభద్రుల గురించి మాట్లాడుతున్నరని వారి కపట మాటాలు నమ్మిమోసపోవద్దాన్నారు. విద్యారంగ సమస్యలపై అవగాహన ఉన్న తాను రాజకీయాల్లో నూతన ఉరవడి సృష్టించేందుకు, ఉద్యోగ నిరుద్యోగ పట్టభద్రులకు బాసటగా నిలిచేందుకే తాను ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్నట్లు ప్రసన్న హరికృష్ణ వెల్లడించారు. మీ వాడిగా, మీ గొంతుకగా, మీ సమస్యలను పరిష్కరానికి నిత్యం పోరాటం చేయడానికే ముందుకు వచ్చిన తనను మీలో ఒక్కడిగా ఆదరిస్తునందుకు సర్వదా రుణపడి ఉంటాన్నారు. ఈ సమ్మేళానాల్లో హుజూరాబాద్ , జమ్మికుంట స్థానిక పట్టభద్రులు , హరికృష్ణ టీమ్ సభ్యులు, నిరుద్యోగులు, భారీ సంఖ్యలో పాల్గొని ప్రసన్న హరికృష్ణకు మద్దతు ప్రకటించారు.



# పరిషత్ ఎన్నికలకు సన్నద్ధత...?

## -ప్రాదేశిక పోరు తర్వాతనే పంచాయతీ పోరు..!

## -ఈ నెల 10 న ఓటరు జాబితా ప్రదర్శన

**సూర్య, సెంటినరీ కాలనీ**

పరిషత్ ఎన్నికలకు సంబంధించి ఏర్పాట్ల ప్రక్రియను అధికార యంత్రాంగం సర్వం సిద్ధం చేస్తోంది. ఈ నేపథ్యంలో ముందుగా ప్రాదేశిక పోరు జరగనుండగా.. వీటి ఎన్నికల తర్వాతనే పంచాయతీ ఎన్నికలు నిర్వహించే అవకాశాలు కనిపిస్తున్నాయి. పంచాయతీల పాలక వర్గాల పదవి కాలం ముగిసి ఏడాది కాలం గడుస్తోంది. అలాగే జిల్లా పరిషత్, మండల పరిషత్ పాలకవర్గాల పదవీకాలం ముగిసి ఆరు నెలల కాలం గడుస్తోంది. ఈ క్రమంలో ముందస్తుగా జరగనున్న ప్రాదేశిక ఎన్నికలు పెద్దపల్లి జిల్లాలో 13 మండలాల్లో 13 జడ్. పీ. టీ. సీ స్థానాలకు, 140 ఎంపీటీసీ స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి.

**ఓటర్ల జాబితా తయారు..!**

గ్రామ పంచాయతీ సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలకు కోసం అధికారులు ఓటరు జాబితా తయారు చేశారు. దీనిని ప్రామాణికంగా తీసుకుని ఈ నెల 10 వ తేదిన జడ్. పీ. టీ. సీ, ఎంపీటీసీ ఎన్నికల కోసం తుది ఓటరు జాబితాను సిద్ధం చేసి గ్రామ పంచాయతీల కార్యాలయాల నోటీసు బోర్డుల్లో ముందు ఎంపీటీసీ స్థానాల వారీగా ఓటర్ల జాబితాను ప్రదర్శించనున్నారు. 11 న పోలింగ్ కేంద్రాలను గుర్తించి ముసాయిదా జాబితా తయారు చేయనున్నారు. . 13 న రాజకీయ పార్టీల ప్రతినిధులతో అధికారులు సమావేశాలు నిర్వహించనున్నారు. 14న అభ్యంతరాలు స్వీకరించనున్నారు. 15 న పోలింగ్ స్టేషన్ ల తుది జాబితాను ప్రదర్శించనున్నారు.



**కమాన్ పూర్ మండలం లో...**

కమాన్ పూర్ మండలం లో జడ్. పీ. టీ. సీ స్థానం తో పాటు ఎంపీటీసీ స్థానాలు - 7 కలవు. ఇందులో ఆయా స్థానాలు.. వాటిలో గల ఓట్లు వివరాలు ఇలా ఉన్నాయి. గుండారం ఎంపీటీసీ పరిధిలో 3921 ఓట్లు, రొంపికుంట ఎంపీటీసీ పరిధిలో లో 2301 ఓట్లు, పెంచికల్ పేట్ లో 3313 ఓట్లు, జూలపల్లి -1 ఎంపీటీసీ పరిధిలో 1700 ఓట్లు, జూలపల్లి -2 ఎంపీటీసీ పరిధిలో 1756 ఓట్లు, కమాన్ పూర్ -1 ఎంపీటీసీ పరిధిలో 3808 ఓట్లు, కమాన్ పూర్ - 2 ఎంపిటీసీ పరిధిలో 3379 ఓట్లు కలిగి ఉన్నారు. కమాన్ పూర్ మండలంలోని ఏడు ఎంపీటీసీ స్థానాల్లో మొత్తం ఓటర్లు 20,178 కలిగి ఉన్నారు.

---

# రోడ్డు విస్తరణ పనులను చూసి ప్రజలు హర్షిస్తున్నారు

**-రోడ్లు, డ్రైన్లు, వీధి దీపాలకు ప్రత్యేక ప్రాధాన్యత -రెండు షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణ పనులు మాసాంతానికి ప్రారంభం**

**-కాంగ్రెస్ పార్టీ మాజీ ఫ్లోర్ లీడర్ మహంకాళి స్వామి**

**సూర్య-గోదావరిఖని:**

పట్టణంలో జరుగుతున్న రోడ్డు విస్తరణ పనులు చూసి ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని, వ్యాపారస్తులకు కొంత ఇబ్బంది ఏర్పడినప్పటికీ భవిష్యత్తులో వారి వ్యాపార సామ్రాజ్యం విస్తరిస్తుందనే వాస్తవ విషయాలు తెలుసుకోవాలని కాంగ్రెస్ పార్టీ రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ మాజీ ఫ్లోర్ లీడర్ మహంకాళి స్వామి కోరారు. ఈ మేరకు ఆదివారం పట్టణంలోని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ గోదావరిఖని పట్టణ ప్రజలు మునుపెన్నడూ చూడని రీతిలో పట్టణం అభివృద్ధి చెందుతుందని వివరించారు. గత పాలకుల స్వార్థ ప్రయోజనాల కోసం అభివృద్ధిని పాతర వేశారని, రామగుండం శాసనసభ్యులుగా మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ ఎన్నికైన నాటి నుంచి రామగుండం పారిశ్రామిక ప్రాంతా అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించినట్లు చెప్పుకొచ్చారు. ఇప్పటికే దాదాపు రూ.30 వేల కోట్ల నుంచి రూ.40 వేలకోట్ల రూపాయల నిధులను



తీసుకువచ్చిన ఘనత ఆయనకే దక్కుతుందని అన్నారు. ప్రధాన చౌరస్తా, లక్ష్మీ నగర్ ఏరియాలో రూ.14 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణాలకు సంబంధించి టెండర్ ప్రక్రియ పూర్తయిందని, ఈ నెల చివరిలో పనులు ప్రారంభమవుతాయని తెలిపారు. అదేవిధంగా పట్టణంలోని కళ్యాణ్ నగర్, లక్ష్మీనగర్ రోడ్లు రాబోయే రెండు నెలల్లో పూర్తి కావడం జరుగుతుందని, వ్యాపారస్తులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని హామీ ఇచ్చారు. బుధవారం రోజున జీఎం కార్యాలయం నుండి ఫైవింక్లయిన్ చౌరస్తా వరకు రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం అవుతున్నాయని, అభివృద్ధి విషయంలో ఆరోపణలు చేసే నాయకులు తాము చేస్తున్న అభివృద్ధి పనులను చూసి ఓర్వలేక ప్రజలను, వ్యాపారులను తప్పుదోవ పట్టించాలని చూడడం సరికాదని స్వామి అన్నారు. రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైన్ లు, వీధి దీపాల ఏర్పాటుకు ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని, గోదావరిఖని పట్టణాన్ని ఒక అద్భుతమైన పట్టణముగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళుతున్నట్లు వివరించారు. వాస్తవంగా పట్టణంలో జరుగుతున్న రోడ్ల విస్తరణ పనులు 2014-15 లోనే అప్పటి మున్సిపల్ కౌన్సిల్ తీర్మానం చేయడం, ఆ తీర్మానం ప్రకారమే విస్తరణ పనులు జరుగుతున్నాయని, ప్రజలు సహకరించాలని ఆయన కోరారు. ఇంకా ఈ మీడియా సమావేశంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాల్వ లింగస్వామి, మారెల్లి రాజిరెడ్డి, పట్టణ అధ్యక్షులు తిప్పారపు శ్రీనివాస్, పెద్దెల్లి ప్రకాష్, బొమ్మక రాజేష్, ఎండి.ముస్తఫా, గట్ల రమేష్, దూళికట్ట సతీష్, గడ్డం శ్రీనివాస్, టీ.యుగేందర్, కొప్పుల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

---

# చట్ట సభల్లోకి వ్యాపారులను కాకుండా ఉద్యమకారులను పంపించాలి

## - టిపిటిఎఫ్

**సూర్య, హుజురాబాద్**

చట్టసభల్లోకి విద్యాసంస్థల వ్యాపారులను, రియల్ ఎస్టేట్ వ్యాపారులను కాకుండా విద్యావేత్తలను, ఉపాధ్యాయ సమస్యల పట్ల పోరాడే వారిని పంపించాలని టిపిటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నన్నపోయిన తిరుపతి అన్నారు. ఆదివారం హుజురాబాద్ లో టిపిటిఎఫ్ సంఘ సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయ, విద్యారంగా సమస్యల కోసం కొట్లాడినటువంటి ఉద్యమ నాయకులను విద్యారంగం మీద అనుభవం ఉన్నటువంటి వారిని మాత్రమే చట్టసభలలోకి పంపాలని ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు. రియల్ ఎస్టేట్ వ్యాపారులు, విద్యావ్యాపారులు ఎమ్మెల్సీలుగా ఎన్నికైతే తమ ఏజెండా కోసం, తమ వ్యాపారాల కోసమే పని చేస్తారని, విద్యారంగా అభివృద్ధి కానీ అపరిస్కృతంగా ఉన్న ఉపాధ్యాయుల సమస్యలకు పరిష్కారం కోసం గాని పనిచేయరనేటువంటిది ఉపాధ్యాయులు అవగతం చేసుకోవాలని అన్నారు. ధన రాజకీయాలను ఓడించండి, ఉపాధ్యాయ ఉద్యమ నాయకులని ఎమ్మెల్సీగా ఎన్నుకోండి అని ఉపాధ్యాయులను కోరారు. ఈ సమావేశంలో టిపిటిఎఫ్ రాష్ట్ర పూర్వ కార్యదర్శి గుంటి ఎల్లయ్య, టిపిటిఎఫ్ కరీంనగర్ జిల్లా



అధ్యక్షులు వేల్పుల బాలయ్య, పూర్వ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్. చంద్రశేఖర రావు, నాయకులు హరి కిషన్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

---

# గ్రామ కమిటీల ఎన్నికలు

**సూర్య, వీణవంక**



ఆదివారం వీణవంక మండల గ్రామ కమిటీల ఎన్నికలు నిర్వహించడం జరిగింది. వీణవంక మండలం మామిడాల పల్లి గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులుగా వంతెన లక్ష్మి నారాయణ, ప్రధాన కార్యదర్శిగా శీలం తిరుపతి రెడ్డి, గంగారం గ్రామ శాఖ అధ్యక్షులుగా గూడెపు కోమల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా పొన్నాల శ్రీనివాస్, బొంతుపల్లి గ్రామ అధ్యక్షులుగా జున్నుతుల కోమల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా చొప్పరి రమేష్, ఘన్ముక్కుల గ్రామ అధ్యక్షులుగా కట్కూరి ఉపేందర్ రెడ్డి, గాజుల శ్రీనివాస్ ల మధ్య తీవ్ర పోటీ నెలకొనగా వారి ఎన్నిక వారం రోజులలో అధిష్టానం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని గ్రామ ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఎక్కటి రఘుపాల్ రెడ్డి, మాజీ అధ్యక్షులు ఎండి. సాహెబ్ హుస్సేన్, చింతల శ్యామ్ సుందర్ రెడ్డి, టీపీసీసీ మెంబర్ కర్ర భగవాన్ రెడ్డి, సీనియర్ నాయకులు గంగాడి తిరుపతి రెడ్డి, చిన్నాల ఐలయ్య, నల్ల కొండల్ రెడ్డి, చదువు జైపాల్ రెడ్డి, గెల్లు శ్రీనివాస్, జున్నుతుల మధుకర్ రెడ్డి, కంకణాల జగదీశ్వర్ రెడ్డి, కనకం వెంకటస్వామి, పుల్లూరి కుమార్, ఎండి. సలీం, మార్కెట్ డైరెక్టర్ ఎండి. రషీద్, తాళ్లపెల్లి తిరుమలేష్, సమ్మయ్య, యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు పోతరవెన సతీష్, బావు సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# అబాకస్,గణిత పోటీల్లో ప్రతిభ కనబరిచిన కేంబ్రిడ్జి విద్యార్థులు



**సూర్య - మానకొండూర్ :**

కరీంనగర్ లోని వివేకానంద డిగ్రీ,పీజీ కళాశాలలో ఆదివారం రైజింగ్ నాలెడ్జి ఎడిటిక్ సొల్యూషన్స్ వారి ఆధ్వర్యంలో అబాకస్ వేదిక్ గణిత పోటీలలో మండలానికి చెందిన కేంబ్రిడ్జి ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థులు ప్రతిభను కనబరిచారు. ఈ పోటీలకు జిల్లా స్థాయిలో వివిధ పాఠశాలల నుండి 400 మంది విద్యార్థిని, విద్యార్థులు పోటీలో పాల్గొన్నారు. కేంబ్రిడ్జి పాఠశాల విద్యార్థులు మొదటి బహుమతి అంబాటి రిషిత, రెండవ బహుమతి తల్లెంక మయూరి, మూడో బహుమతి హైఫా మెహనాజ్ ఉత్తమ ప్రతిభ కనబరిచారు.ఈ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు వివేకానంద డిగ్రీ,పీజీ కళాశాల ప్రిన్సిపల్ చందా శ్రీనివాస్ చేతుల మీదుగా ప్రశంస పత్రము,మెమెంటో తో పాటు బహుమతులు అందజేశారు.అబాకస్, వేద గణితాలు వేగం, ఖచ్చితత్వాన్ని పెంచుతా యన్నారు. విద్యార్థిని మానసిక కాలిక్యులేటర్గా మారుస్తాయి, విద్యార్థుల ఆత్మవిశ్వాసాన్ని పెంచుతాయి చెప్పారు. జ్ఞాపకశక్తిని మెరుగుపరుస్తాయి అని కేంబ్రిడ్జి పాఠశాల కరస్పాండెంట్ దుంపటి అంజలి అన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్.కె. ఎడిటెక్ సభ్యులు శ్రీనివాస్ ,కేంబ్రిడ్జి పాఠశాల కరస్పాండెంట్ దుంపటి అంజలి, ప్రిన్సిపల్ బి.శ్రీనివాస్ పాఠశాల అబాకస్ ట్రైనింగ్ టీచర్ ముక్క సుధ, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ పట్టణంలోని విశ్వ ప్రగతి విద్యాలయంలో 1999 - 2000 సంవత్సరంలో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులు తమకు విద్య నేర్పిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించి వారు నేర్పిన విద్య వల్ల తాము ఏ విధంగా అభివృద్ధి చెందామో గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాడ రాజిరెడ్డి, కరస్పాండెంట్ సంపత్ రెడ్డి, మాడ శ్రీనాథ్ రెడ్డి, కొండం శ్రీధర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, నరేండ్ల సుధీర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



### సమీకృత సంక్షేమ బాలుర గృహ సముదాయములో

# రాత్రి బస చేసిన అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్

### - విద్యార్థుల కోసం స్వయంగా ఆలూ కుర్మా, పాయసం తయారు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

నగరంలోని ముకరంపురలో గల సమీకృత సంక్షేమ బాలుర గృహ సముదాయములో అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయి ఆదివారం రాత్రి బస చేశారు. విద్యర్థులకు అందిస్తున్న ఫుడ్ మెనూ, వంటశాలను పరిశీలించారు. విద్యార్థుల కోసం స్వయంగా వంట చేశారు. ఆలూ కుర్మా, సేమియా పాయసం చేసి విద్యార్థులకు వడ్డించారు. వారితో కలిసి భోజనం చేశారు. విద్యాబోధనపై





విద్యార్థులను అడిగితెలుసుకున్నారు. సంక్షేమ వసతి గృహాల అధికారులు నెలకు ఒకసారి హాస్టల్, రెసిడెన్షియల్ పాఠశాలలను సందర్శించాలని సూచించారు. తనిఖీలు చేయడం వల్ల పిల్లలకు మనోధైర్యం పెరుగుతుందని, ఏ సౌకర్యాలు అవసరమో తెలుస్తుందని అన్నారు. నూతన మెనూ ప్రకారం భోజనం తయారు చేసేందుకు నాణ్యమైన వస్తువులను వినియోగించుకోవాలని సూచించారు. బాలుర గృహంలో కేర్ టేకర్‌లు భోజనం వండే సమయాలలో, విద్యార్థులు భోజనం చేసే సమయాలలో కిచెన్ షెడ్, డైనింగ్ హాల్‌లలో ఉండాలని సూచించారు. వంట వండే సిబ్బంది చూసి శుభ్రతతో ఉండాలని సూచించారు. డైనింగ్ హాల్, కిచెన్ షెడ్ పరిశుభ్రత పాటించాలని, లేనిపక్షంలో కఠిన చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు.ఏమైనా సమస్యలు ఉంటే విద్యార్థులు నిర్భయంగా ఫిర్యాదు చేయవచ్చని, సదుపాయల కోసం సూచనలు చేయవచ్చని విద్యార్థులకు సూచించారు. అనంతరం బాలుర వసతిగృహంలో విద్యార్థులతో కలిసి హాస్టల్లోనే నిద్రించారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ సంక్షేమ శాఖ ఈడి నాగార్జున, జిల్లా యూత్ కోఆర్డినేటర్ రాంబాబు పాల్గొన్నారు.

# నేడు నల్లగొండ లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణ మహోత్సవం

**సూర్య కొడిమ్యాల**

జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలంలోని నల్లగొండ గ్రామంలో గుట్ట పైన ఉన్న శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణం సోమవారం ఉదయం 11 పదకొండు గంటలకు వేద పండితుల చేత ఘనంగ జరుగుతుంది. స్వామి వారి కళ్యాణ మహోత్సవానికి వేలాది మంది భక్తులు తరలిరానున్నారు.





**- అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాం**
**ఆలయ ఈవో వెంకన్న**

భక్తులకు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా అన్ని ఏర్పాట్లు చేశాం. కల్యాణ మండపం వద్ద చల్లటి పందిళ్ళు ఏర్పాటు చేశాం. తాగు నీరును అందిస్తున్నాం. వైద్య సిబ్బంది పూర్తి స్థాయిలో అందుబాటులో ఉంటారు. స్వామి వారిని దర్శించుకోవడానికి వచ్చే భక్తుల కోసం ప్రత్యేకంగా ఆర్టీసీ బస్సులను ఏర్పాటు చేశాం. ట్రాఫిక్‌కు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఉండేందుకు ప్రత్యేకంగా పార్కింగ్ ప్రదేశాలను ఏర్పాటు చేశాం. ఆలయ పరిసర ప్రాంతాలలో పరిశుభ్రంగా ఉండేవిధంగా చేశాం. అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు పోలీస్ సిబ్బంది సహకారంతో అన్ని ఏర్పాట్లు చేశాం. 24 గంటలు విద్యుత్‌ను అందిస్తున్నాం. ప్రతి ప్రభుత్వ శాఖల అధికారుల సహకారంతో అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాం. స్వామి వారి కళ్యాణ మహోత్సవంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామి వారి ఆశీస్సులు పొందాలని నల్లగొండ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ ఈవో వెంకన్న తెలిపారు.

# తెలంగాణ సాధనకై ఏర్పడ్డ యూనియన్ టియుడబ్ల్యూజే

### - జర్నలిస్టుల సంక్షేమంపై ప్రభుత్వం చొరవ చూపాలి - మీడియా అకాడమీ మాజీ చైర్మన్ అల్లం నారాయణ

### - మూడు జిల్లాల జర్నలిస్టులతో మహాసభ

**సూర్య వేములవాడ**

వేములవాడ పట్టణంలో తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ కరీంనగర్, రాజన్న సిరిసిల్ల, జగిత్యాల జిల్లా మహాసభను స్థానిక మహాదేవ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించారు. ఈ మహాసభకు ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ నియోజకవర్గం శాసనసభ్యులు, తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమీ మాజీ చైర్మన్ అల్లం నారాయణలు ముఖ్య అతిథులుగా విచ్చేశారు. ఈ సందర్భంగా అల్లం నారాయణ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కొరకు ఏరుపడ్డ యూనియన్ తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టుల సంఘమని చాటి చెప్పారు. నాడు టిజిఎఫ్ నుండి 2001లో మే 31న ప్రారంభించుకున్నామని, తెలంగాణ కోసం 14 ఏళ్ల సుదీర్ఘ పోరాటం చేశామని గుర్తు చేశారు. రాష్ట్రం కోసం ఢిల్లీలో ధర్నా చేయడం గర్వకారణం అన్నారు. రాష్ట్ర ఏర్పాటు అనంతరం ప్రెస్ ఆకాడమీ చైర్మన్ గా జర్నలిస్టుల సంక్షేమం కోసం 42 కోట్లు బడ్జెట్ పెట్టి, కరోనా సమయంలో 7 కోట్లు వెచ్చించడం జరిగిందన్నారు. హెల్త్ కార్డులు ఇచ్చి క్యాష్ లెస్ సేవలు అందించామని, 26,000 అక్రిడిటేషన్ కార్డులు ఇవ్వడం జరిగిందని, డెస్క్ జర్నలిస్టులు, రూరల్ జర్నలిస్టులకు కార్డులు ఇవ్వడం జరిగిందని, ఇళ్ల స్థలాలు ఇప్పించడం జరిగిందని తెలిపారు. ప్రస్తుతం ఉన్న ప్రెస్ అకాడమీ కమిటీలో ప్రస్తుతం చైర్మన్ ఉన్నా, అధికారులకు జర్నలిస్టులకు సమస్యలపై పూర్తి అవగహన ఉండదని, ప్రభుత్వం దృష్టి




సారించాలని సూచించారు. ప్రస్తుతం అక్రిడేషన్లు పొడగింపు చేస్తున్నారని, పొడిగింపుతో పాటు కార్డులు కూడా జారీ చేయాలని అన్నారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇప్పించేలా ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ను కోరారు. అనంతరం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ ఏర్పడిన తర్వాత ఎన్నో మార్పులు జరిగినప్పటికీ జర్నలిస్టుల మరికొన్ని సమస్యలు అలాగే ఉన్నాయని, వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించుకునే మార్గాన పయనిస్తామన్నారు. కరీంనగర్, రాజన్న సిరిసిల్ల, జగిత్యాల జర్నలిస్టుకు ఒక మహాసభగా వేములవాడలో మీటింగ్ నిర్వహించుకోవడం చాలా సంతోషకరమని, జర్నలిస్టులు పాలకులకు, ప్రజలకు అనుసంధానమైన వారధిగా పని చేస్తారని, సమాజంలో జరుగుతున్న ప్రతి సమాచారాన్ని చేరువేయడం కోసం అహర్నిశలు శ్రమించే జర్నలిస్టులందరికీ ఉదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. దేశంలోనే ఫోర్త్ ఎస్టేట్‌గా మీడియా రంగం ఉందని, పాత్రికేయులు ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉంటారన్నారు.ఆనాడు స్వతంత్ర ఉద్యమంలో, తెలంగాణ ఉద్యమంలో పాత్రికేయుల పాత్ర మరువలేనిదని, పాత్రికేయులు సమాజంలో అణచివేతకు వ్యతిరేకంగా జరుగుతున్న ప్రజా పోరాటాలకు అండగా ఉంటూ నిజలను నిర్భయంగా సమాజానికి అందిస్తున్నారన్నారు.పాత్రికేయులు ఒక్కొక్కరు 100 మందితో సమానం అని, పాత్రికేయులతో 1987 నుంచి నాకు ప్రత్యేక అనుబంధం ఉందన్నారు.నా రాజకీయ జీవితంలో పాత్రికేయుల పాత్ర మరువలేనిదని, నేను ఎమ్మెల్యేగా గెలవడంలో పాత్రికేయుల పాత్ర ప్రత్యేకమైనదన్నారు.ఆ గెలుపులో భాగస్వామ్యమైన పాత్రికేయ మిత్రులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.త్వరలోనే జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు అందజేయడం జరుగుతుందని, పేద ప్రజలకు ఏదైనా ఇబ్బందులు తలెత్తితే మీ కలం ద్వారా వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చేలా చేయాలని, నేను పౌరసత్వంపై పోరాటం చేస్తున్నప్పుడు నాకు పార్టీ నాయకులు, స్నేహితుల శ్రేయోభిలాషులతో పాటు పాత్రికేయులు మనోధైర్యాన్ని కల్పించారు.మీడియా మిత్రుల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటా వారికి అండగా ఉంటానని, వేములవాడ రాజన్న ఆలయ అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు చేస్తున్నట్లు తెలిపారు. త్వర లోనే నిత్య అన్నదాన సత్రానికి భూమి పూజ చేయడం జరుగుతుందని,ఇలాంటి కార్యక్రమాలకు నా వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని స్పష్టం చేశారు. వేములవాడ పట్టణంలో మూడు జిల్లాల మహాసభను ఇంత చక్కగా నిర్వహించినందుకు వేములవాడ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు మహమ్మద్ రఫీకును, లాయక్ పాషాను అభినందించారు.

## ఓటమి గెలుపుకు పునాది

**- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**సూర్య, కోరుట్ల టౌన్**




ఏ ఆటలోనైనా గెలుపోటములు సహజమని ఓటమి గెలుపుకు పునాది అని ప్రభుత్వ విప్ వేములవాడ నియోజకవర్గం ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. పట్టణంలోని కాలేజీ గ్రౌండ్లో గత 20 రోజులుగా జరుగుతున్న స్వర్గీయ జువ్వాడి రత్నాకర్ రావు స్మారక కోరుట్ల ప్రైమరీ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్ ఆదివారం ముగిసింది. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటమిని స్ఫూర్తిగా తీసుకున్నప్పుడే మునుముందు గెలుపు సాధ్యమవుతుందని, క్రీడల వల్ల మానసికంగా, శారీరకంగా దృఢంగా ఉంటారన్నారు. అల్ మదీనా జట్టు ప్రథమ స్థానం సాధించగా, రాయల్ కింగ్ జట్టు ద్వితీయ స్థానం సాధించింది. మ్యా ఆఫ్ ది మ్యాచ్ రవికిరణ్, బెస్ట్ కిపర్ కళ్యాణ్, మోస్ట్ వ్యాలెబుల్ ప్లేయర్ మహేష్, వీరికి ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు, ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తో పాటు కాంగ్రెస్ పార్టీ వివిధ హెూదాల నాయకులు కార్యకర్తలు క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీలో బిజెపి ఘనవిజయంతో మండల శాఖ ఆధ్వర్యంలో సంబరాలు

**సూర్య కొత్తపల్లి**



నరేంద్ర మోడీ ప్రధాని మోడీ పాలన పట్ల ఢిల్లీ ప్రజలకు ఉన్న అంచంచల విశ్వాసానికి ఢిల్లీ ఎన్నికల్లో బిజెపి అఖండ విజయం సాధించడమే నిదర్శనమని బిజెపి కొత్తపల్లి రూలర్ మండల అధ్యక్షుడు కుంట తిరుపతి అన్నారు. కమాన్ పూర్ వద్ద మండల శాఖ బీజేపీ శ్రేణులు ఆధ్వర్యంలో టపాసులు కాల్చి, స్వీట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కడార్ల రతన్. సోమినేని కరుణాకర్, మెరుగు మల్లేశం, బైరెడ్డి వంశీ, బోనాల పాశురాలు, చెన్నబోయిన శ్రీనివాస్, అరె నరేష్, సంపత్ చారి, ఆనంద్, అంజను కుమార్, రాజకుమార్, రాజేశం తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి మైనార్టీ మోర్చా ఆధ్వర్యంలో తెలంగాణ చౌక్‌లో సంబరాలు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ఘన విజయం సాధించిన సందర్భాన్ని పురస్కరించుకొని బిజెపి మైనార్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ పర్వేజ్ ఆధ్వర్యంలో ఆదివారం రోజున కరీంనగర్లోని తెలంగాణ చౌక్‌లో ఘనంగా సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సీట్లు పంపిణీ చేసి, టపాసులు పేల్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథి గా హాజరైన బిజెపి మైనార్టీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ ముజీబ్ మాట్లాడుతూఢిల్లీ ఓటర్లు చారిత్రకమైన తీర్పునిచ్చిచారని, ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో క్రేజీ వాల్ ఆమ్ ఆద్మీ పార్టీ ప్రజల చేతిలో చావు దెబ్బతిందన్నారు.కాంగ్రెస్ పార్టీ ఢిల్లీలో జీరో స్థాయికి పడిపోయిందని, దేశంలో కాంగ్రెస్ పార్టీకి ఇక చోటు లేదని, హర్యానా మహారాష్ట్ర ఢిల్లీ ఎన్నికలతో ఈ విషయం తెలిపోయిందన్నారు. రానున్న కార్పొరేషన్ ఎన్నికల్లో కూడా తెలంగాణలో ముఖ్యంగా కరీంనగర్లో ఎంఐఎం ఉన్నచోట్ల బిజెపి జెండా ఎగురవేస్తమనీ దీమ వక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ పార్లమెంట్ ఇంచార్జ్ బషీరుద్దీన్, తాజ్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి సమయుల్లా,ఉపాధ్యక్షులు ఫయాజ్, సయ్యద్, కార్యదర్శి సాబీర్,ఫహద్, ఫైజాన్, నాయకులు రాంపాల్ సింగ్,అర్షద్, శైజాద్ తదితరులు పాల్గొన్నారు.

## జామ మసీద్ అధ్యక్షునిగా ఎన్నికైన షేక్ బాబు

**సూర్య మల్యాల**

మండల కేంద్రంలోని మండల ముస్లిం ఆధ్వర్యంలో ఆదివారం జామా మసీదు అధ్యక్షునిగా షేక్ బాబు అత్యధిక ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. ప్రధాన కార్యదర్శి డాక్టర్ రిజ్వాన్ సిద్ధికి, కోశాధికారి ఉస్మాన్ బేగ్‌లు వ్యవహరించారు. అనంతరం అధ్యక్షునిగా ఎన్నికైన షేక్ బాబు ను జామ మసీదులో ముస్లిం కమిటీ సభ్యులు శాలువాతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మోయిన్ బేగ్, షేక్ సాజిద్,అబ్దుల్ కరీం, వాగ్దేవి పాఠశాల ఉపాధ్యాయులు యూసుఫ్, రిటైర్డ్ ఉద్యోగి షఫీఉద్దీన్, అజీమ్ ఖాన్, రఫీ ఉల్లా, మహబూబ్, షౌకత్, షఫీ, అయుబ్, సోహెల్ పాల్గొన్నారు.

సూర్య
18వ వసంతంలోకి...
సోమవారం 10 ఫిబ్రవరి 2025, పేజి 11
అదిలాబాద్ - మంచిర్యాల



సూర్య
www.suryaa.com
★ నిర్మల్ ★ కొమురంభీం ఆసిఫాబాద్

# రిజర్వేషన్లపై టెన్షన్




- నెగ్గేందుకు వ్యూహాలకు పదును
- ఇప్పటినుంచే ప్రజలతో మమేకం
- 'పంచాయతీ'లో పెరిగిన ఆశావాహులు..

**సూర్య ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో**

గ్రామాలలో గ్రామపంచాయతీలో స్థానిక ఎన్నికల సందడి మొదలయ్యింది. త్వరలోనే ఎన్నికల నోటిఫికేషన్ వచ్చే అవకాశం ఉండ డంతో.. ఇప్పటినుంచే ఆశావహులు గ్రామాల్లో ప్రజలతో ప్రేమగా పలకరింపులు ప్రారంభించారు. రిజర్వేషన్ తమకే అనుకూలంగా వస్తుందని.. ఎవరికి వారే ప్రచారాలు చేసుకుంటున్నారు. ప్రజలతో మమేకమై ఓట్ల రాజకీయానికి తెరలేపారు. గ్రామ పంచాయతీల సర్పంచ్, వార్డుమెంబర్ల ఎన్నికలు జరగనున్నాయి. అయితే ఈసారి పాతరిజర్వేషన్ల ప్రకారం ఎన్నికలు నిర్వహిస్తారా? లేక కొత్త రిజర్వేషన్లు ప్రకటించి మారుస్తారా! అనేదానిపై సంసిద్ధంలోనాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు ఉన్నారు. గ్రామాల్లో సామాజిక వర్గాలను బట్టి వివిధ రాజకీయ పార్టీల నాయ కులు రిజర్వేషన్లను అంచనా వేసుకుంటున్నారు. రిజర్వేషన విషయం తెలిస్తే గ్రామాల్లో పోటీ చేయడానికి రాజకీయ నాయకులు సిద్ధం చేసుకుంటున్నారు. ప్రస్తుతం ఉన్న పార్టీలో ఉండాలా లేదా వేరే పార్టీలో జంప్ కావాలా అనే సంసిద్ధంలో కొంతమంది రాజకీయ నాయకులు ఉన్నట్టుగుసగుసలు వినిపిస్తున్నాయి. మరికొంతమంది పార్టీలతో సంబంధం లేకుండా ప్రజలకు ఓటర్లను పలకరిస్తున్నారు. గ్రామకూడళ్ళలో, చాయ్ హొటళ్ల వద్ద పంచాయితీ ఎన్నికలవిషయంపై జోరుగా చర్చించుకుంటున్నారు. రిజర్వేషన్లు తమకు అనుకూలంగా వస్తాయో లేదోనని భావిస్తూనే మరోవైపు కీలక నేతలు సర్పంచులుగా పోటీ చేయడానికి సిద్ధమవుతున్నారు.

# విద్యార్థులకు... అపార్ కార్డ్..

- విద్యార్థుల సమగ్ర వివరాలు ఒకే దగ్గర
- అపార్ కార్డ్ పేరుతో వన్ నేషన్-వన్ ఐడీ' కార్డు
- ఆధార్ తరహాలో అపార్ కార్డ్..

**సూర్య ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో**

వన్ నేషన్-వన్ ఐడీ' కార్డు పేరుతో 'ఆధార్' తరహాలో విద్యార్థుల కోసం ప్రత్యేక గుర్తింపు కార్డు ఇచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం కసరత్తు చేస్తోంది.విద్యార్థి ఎల్‌కేజీలో చేరినప్పటి నుంచి విద్యాభ్యాసం పూర్తయ్యే వరకు.. అన్ని వివరాలు ఇందులో ఉండనున్నాయి. పూర్తివివ రాలను ఎప్పటికప్పుడు గుర్తించేందుకు వీలుగా ఈ కార్డు ఉపయోగపడేలా చేయనుంది కేంద్ర ప్రభుత్వం. అపార్ పేరుతో 'వన్ నేషన్-వన్ ఐడీ' కార్డును అందుబాటులోకి తీసుకురానున్నారు. దేశవ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేటు, కార్పొరేటు విద్యాసంస్థల్లో కేజీ నుంచి పీజీ వరకు చదువుతున్న విద్యార్థులకు ఇకపై ఆధార్ తరహాలో అపార్ (Automated Permanent Academic Account Registry - APAAR) గుర్తింపు కార్డు అందుబాటులోకి రానుంది. 'వన్ నేషన్- వన్ ఐడీ' పేరుతో 17 అంకెలుండే ఈ కార్డులు ఇచ్చేందుకు కేంద్రం సన్నాహాలు చేస్తోంది. కొన్ని రాష్ట్రాల్లోని విద్యార్థుల కు ఇప్పటికే ప్రయోగాత్మకంగా అందించారు. దేశంలోని అన్ని ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల విద్యార్థులకు ఈ కార్డు జారీ చేయనున్నారు. అపార్ కార్డు పేరుతో దీన్ని తీసుకురానున్నారు. అపార్‌కార్డ్ అంటే ఆటోమేటెడ్ పర్మినెంట్ అకడమిక్ అకౌంట్ రిజిస్ట్రీ (Automated Permanent Academic Account Registry - APAAR). కేంద్రప్రభుత్వం అపార్ కార్డ్ పేరుతో వన్ నేషన్-వన్ ఐడీ' కార్డును అందుబాటులోకి తీసుకురానుంది. విద్యార్థులకు ఈ




గుర్తింపు కార్డులు ఇచ్చే ప్రక్రియను త్వరితగతిన ప్రారంభించాలని అన్ని రాష్ట్రాలు, యూటీలను కేంద్ర విద్యాశాఖ ఆదేశించింది.ఆధార్‌తో అనుసంధానం చేసిన ఈ ప్రత్యేక సంఖ్యను నమోదుచేస్తే చాలు.. విద్యార్థి కుటుంబ వివరాలు, మార్కుల సర్టిఫికేట్లు తదితర వివరాలన్నీతెలుసుకోవచ్చు. ప్రవేశ పరీక్షల దరఖాసు ల్లోనూ ఈ సంఖ్యను నమోదుచేస్తే సరిపోతుంది. అంకెలున్న నంబర్ ఈ కార్డుతో దేశంలో కేజీ నుంచి పీజీ వరకు చదివే విద్యార్థుల సమగ్ర వివరాలు ఒకే దగ్గర పొందుపరిచేలా చేస్తోంది కేంద్రం. ఈ కొత్త కార్డును ఆధార్ సంఖ్యతోపాటు 'అకడమిక్ బ్యాంక్ ఆఫ్ క్రెడిట్ (ఏబీసీ)' అనే ఎడ్యులాకర్‌కు అనుసంధానించడం జరుగుతుంది. ఈ అపార్ నెంబర్‌నే విద్యార్థి జీవితకాల ఐడీగా పరిగణించనున్నారు. దీంట్లో విద్యార్థి అకడమిక్ జర్నీ, విద్యా ప్రయాణం, విజయాలు అన్నింటిని పొందుపరచనున్నారు. అవసరమైన సమయంలో ట్రాక్ చేయొచ్చని కేంద్ర ప్రభుత్వం భావిస్తోంది.

